SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక



Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 266

విజయవాడ, గురువారం 30-12-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు 8 పైసలు

హానోయ్‌కి త్వరలో సోవియట్ ఉన్నత ప్రతినిధివర్గం ప్రయాణం

ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానం: మాస్కో ప్రకటన

యుద్ధసమాప్తికి ఇదియత్నమని పరిశీలక వర్గాల వ్యాఖ్యానం

మాస్కో, డిసెంబర్ 28:

ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుపార్టీ, అక్కడి ప్రభుత్వం ఆహ్వానంపై సోవియట్ ఉన్నతాధికార ప్రతినిధివర్గం త్వరలో హానోయ్‌కి వెళ్ళనున్నదని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఇటీవల దాకా సోవియెట్ ఉప ప్రధానిగా చేసి ప్రస్తుతం రష్యా కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖ స్థానాన్ని పొందిన అలెగ్జాండర్ షెలిపిన్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

ఈ ప్రతినిధివర్గం ఉత్తర వియత్నాంకు వెళ్లటంలో గల ఉద్దేశమేమిటో టాస్ వార్తా సంస్థ పేర్కొనలేదు.

అయితే వియత్నాం సంపూర్ణ శాంతి యుత పరిష్కారసాధనకు పరిశీలనే ఈ ప్రతినిధివర్గం హానోయ్‌కు వెళ్లటానికి ప్రధానోద్దేశమని అభిజ్ఞవర్గాల వారు భావిస్తున్నారు.

హానోయ్‌కి సోవియట్ ప్రతినిధివర్గం వెళ్లనున్నదనే ప్రకటనతో వియత్నాం యుద్ధ యుద్ధదళాలు చర్చలపై పలురకాల ఢీహంగాలు చెలరేగాయి.

ఈ ప్రతినిధివర్గం పయనానికి వియత్నాం యుద్ధంతో సంబంధం ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికాతో చర్చలకు అంగీకరించవలసినదిగా హోచిమిన్‌ను షెలిపిన్ ఒత్తిడి చేయగలరనే అభిప్రాయానికి అస్కారం లేకపోలేదు. 10 వేల క్రితం సోవియట్ ప్రధాని హానోయ్‌కి వెళ్లి వచ్చిన పిమ్మట సోవియట్ ప్రముఖుడు అక్కడకు వెళ్లటానికి ఇదే ప్రథమం.

శ్రీ షెలిపిన్ బృందం ఈ వారాంతానికల్లా హానోయ్‌ని చేరుకొనగలదని మాస్కోలోని అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

రష్యా బుజ్జగింపు ధోరణిని అనుసరిస్తున్నదని చైనా చేస్తున్న ఆరోపణలకు భయపడి సోవియెట్ యూనియన్ ఇంతవరకు శాంతి సంభాషణల విషయమై జాగ్రత్తగా ఉంటూ వచ్చిందని, కాని రెండు కమ్యూనిస్టు లగ్రరాజ్యాలమధ్య దీర్ఘకాలంగా వస్తున్న సిద్ధాంత సంబంధమైన వివాదంపై పెకింగ్ పాత్తు కుదిరే అవకాశం ఏమాత్రంలేదని రష్యన్ అధికారులు ఇప్పుడు భావిస్తున్నారని పరిశీలకులు పేర్కొంటున్నారు.

వియత్నాం పోరాటం కొనసాగడంపైన, దాని పరిణామాలపైన పెక్కు తూర్పు యూరోపు కమ్యూనిస్టు రాజ్యాల వారుకూడా హోచిమిన్‌ను కోల్పోతున్నారు.

వియత్నాం ఉగాదినాడు యుద్ధవిరమణ పాటించాలని దక్షిణ వియత్నాం ప్రభుత్వం కనుక నిర్ణయించినట్లయితే ఆ నిర్ణయాన్ని అమెరికా, దాని మిత్రరాజ్యాలుకూడా పాటించగలవని భావిస్తున్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా అయిదవ రోజుగా దాడులు కూడా జరపలేదు. ఇది శాంతిసాధనకు ఉద్దేశించిన చర్య అని వచ్చిన వార్తలపై వాషింగ్టన్ అధికారులు ఎలాంటి వ్యాఖ్యను చేయలేదు.

శ్రీహరిమన్ వార్సాలో

వార్సా, డిసెంబర్ 29 : అమెరికా సంచార రాయబారి శ్రీ అవెరెల్ హరిమన్ ముందుగా ఎలాంటి ప్రకటనా లేకుండానే వచ్చారు. ఆయన వెంట 17 మంది నిపుణులుకూడా ఉన్నారు. వారందరూ ఆధ్యక్షుడు జాన్సన్ సొంత విమానంలో భక్కడకు చేరుకున్నారు.

శ్రీ హరిమన్ యాత్ర అధికారయుతమైనదని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది. శ్రీ హరిమన్ రాక ఈ రాష్ట్రాలయం వారికే ఆశ్చర్యం కల్పించింది. రాయబారి శ్రీ జాన్ గ్రాడ్నేస్కీ పోజాన్ యాత్ర నుంచి నేటి ఉదయం భక్కడకు తిరిగివచ్చారు.

అమెరికా విదేశాంగశాఖలో చైనా వ్యవహారాల నిపుణుడు శ్రీ డేవిడ్ టీన్, తూర్పు బర్లిన్ వ్యవహారాల నిపుణుడు క్రిస్టఫర్ స్టిర్న్ ప్రభృతులు శ్రీ హరిమన్ వెంటవచ్చారు.

శాంతిచర్చలకు అమెరికా సిద్ధత ; అధికారి వివరణ

వాషింగ్టన్ :—వియత్నాంపై శాంతి చర్చలు ప్రారంభించటానికి అమెరికా ఎల్లప్పుడు సంసిద్ధంగానే ఉన్నదని, అయితే హానోయ్ ప్రభుత్వం చర్చలను కాంక్షిస్తున్నదనే మాటమాత్రమే వ్యక్తం కావటంలేదని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు: శాంతియుత పరిష్కార సాధన కృషిని అన్ని విధాలా అమెరికా కొనసాగిస్తున్నది. జనవరి 20 నుంచి నాలుగు రోజులపాటు యుద్ధ విరమణకై వీట్‌కాంగ్ దళాలు సైగాన్ ప్రభుత్వానికే నేరుగా విజ్ఞప్తి చేశాయి. బేషరతుగా చర్చలు జరిగితే పాల్గొనటానికి సైగాన్ ప్రభుత్వ ప్రధాని ఎన్‌గుయెన్‌కావోకి నిరాకరించారన్న వార్తలు నిజంకాదు.

వాషింగ్టన్, సైగాన్ ప్రభుత్వం నన్నిహిత సంబంధాలు కలిగివున్నాయి. ప్రాథమిక విషయాలలో ఎటి అభిప్రాయ భేదాలు లేవు.

హనోయ్ వైఖరి మారాలి : జార్జ్ బుండీ స్పష్టీకరణ

వియత్నాంలో యుద్ధం ఆగిపోవు చర్చలు ప్రారంభం కావాలంటే ఉత్తర వియత్నాం ప్రభుత్వ వైఖరితో మార్పు అవసరమని అమెరికా అధ్యక్షుని దేశరక్షణ వ్యవహారాలలో ప్రధాన సహాయకుడైన జార్జ్‌బుండీ నే దిక్కడ స్పష్టీకరించారు.

పోప్ ప్రతినిధుల దౌత్యకృషి

క్రిస్మస్‌లోపలనే వియత్నాం సంవత్సరాది సందర్భంలో కూడా యుద్ధ విరమణకు ఒప్పించటానికై పోప్‌పాల్ దవుత్య ప్రతినిధులు వియత్నాం నాయకులను సంప్రదిస్తున్నట్లు ఇటాలియన్ పత్రిక "లాస్టాంప్" నిన్న ప్రకటించింది.

రష్యా వైఖరి మారబోదు : సోవియెట్ పత్రిక హెచ్చరిక

మాస్కో : "సోషలిస్టు దేశాలు, ప్రత్యేకించి ఉత్తర వియత్నాంపై, అమెరికా దురాక్రమణ దాడులు కొనసాగినంతకాలం శాంతియుత పరిష్కారం విషయంలో రష్యా వైఖరి సడలే అవకాశాలు మృగ్యమని" ఇంటర్నేషనల్ ఎఫైర్స్" అనే సోవియెట్ పత్రిక హెచ్చరిక చేసింది.

వియత్నాంపై దురాక్రమణ, దక్షిణ అమెరికా పెత్తనానికి "జాన్సన్ విధానాలు" సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను చీలదీయటానికి అమెరికా ఎత్తులు అనేవన్నీ కూడా సామ్రాజ్యవాదులు తమ పోటీకి ప్రతీకారంగా తలపెట్టినవేనని ఇది కొనసాగించినంతకాలం శాంతియుత సహజీవనం కాంక్షగానేఉండిపోగలదని అవగాహనకేర్పరిచింది.

బొంబాయిలో జౌళి కార్మికుల సమ్మె

బొంబాయి, డిసెంబర్ 29 : మహారాష్ట్ర జవుళి మిల్లు కార్మికులు, పెక్కు రామపక్ష సంఘాల సంయుక్త ఆధ్వర్యాన ఒకరోజు పాటు ఉద్దేశించిన సమ్మె నేటి ఉదయం ప్రారంభమైంది.

ఈ పట్టణంలోని మిల్లులలో పన్నెండింటిని మూసివేశారనీ, ఆరుమిల్లులలో కార్మికులు పూర్తిగా పనిలో పాల్గొన్నారనీ, నాలిగింటిలో సగంమందికైనా కార్మికులు హాజరయ్యారనీ, తక్కినదానిలో 25 శాతం కార్మికులు పనులలోనికి వెళ్లారనీ అధికారవర్గాలద్వారా తెలిసింది.

ఆహార విధానం ప్రాతిపదికి మారాలి ప్రతిపక్షాల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29 : దేశంలో ఆహార పరిస్థితిని మెరుగుపరచేందుకు ప్రస్తుత ఆహారవిధానం ప్రాతిపదికలో అవసరమైన మార్పులుచేయాలని ఎనిమిదిప్రతిపక్ష ప్రజాసంఘానికి సంబంధించిన ఆహార మహాసభ ప్రభుత్వానికి సూచించింది. ఈ మార్పులు చేయని పక్షంలో, ఆకలితో ప్రజలు మలమలమాడుతూ ఉంటారనీ, అలాంటివారు బయటివారి దురాక్రమణను పటిష్టంగా ఎదుర్కొనలేరని తెలిపారు.

ఈ సభ నేడు ఆంధ్ర సారస్వత్ పరిషత్ హాలులో జరిగింది. ఆహార పరిస్థితిపై అనేక తీర్మానాలుచేశారు. శ్రీయుతులు ముక్కుంద మొహియుద్దీన్, కె.ఎల్. నరేంద్ర, బద్రివిశాల్‌పిట్టి, సుల్తాన్‌పరాఉద్దీన్‌పోవసీ, ఎం.కె. స్వామి ప్రభృతులు మాట్లాడారు.

ప్రస్తుత విధానమే కొనసాగే పక్షంలో ఆహార పరిస్థితి మరింత అధ్వాన్నం కాగలదనీ, ఈ విధానం మార్పుకోసం ప్రజాసంఘం జరిపే ఆందోళనలలోను, పోరాటాలలోను పాల్గొనడానికి సిద్ధంగా ఉండవలసిందనీ, ప్రజలను కోరుతూ ఒక తీర్మానంచేశారు. పి.ఎల్. 480 ఒప్పందంపై ఆధారపడడంవల్లను, భూస్వాములకు, దొంగనిల్వదారులకు అనుకూలంగా ఉండే విధానాలవల్లను దేశంలో ఆహారోత్పత్తి దెబ్బతింటున్నదనీ, అందువల్ల భూసంస్కరణలను వెంటనే అమలు చేయాలనీ, కౌలుదారుల హక్కులను కాపాడాలనీ, బంజరు భూములను బీదలకు తక్షణమే పంచిపెట్టాలనీ కోరుతూ మరో తీర్మానం చేశారు.

సమంజసమైన ధరల విధానం బియ్యం గుత్తసేకరణ, ఆహారధాన్యాలను నిల్వచేసేవారి అణచివేత, బ్యాంకుల జాతీయకరణ ముఖ్యమని కూడా వీరు తెలిపారు.

సాగుకు తాయికుగా ఉన్న బంజరు భూములను వ్యవసాయోత్పత్తిని అధికంచేసేందుకు పెట్టుబడిదారులకు, జాయింట్ స్టాక్ కంపెనీలకు ఇవ్వడాన్ని ఈ సభ గర్హించింది.

జంటనగరాలలో రేషనింగ్ అమలును వాయిదా వేయడంపట్ల ఈ సభ, ఆందోళన చెందుతూ, దీనిని వెంటనే అమలుచేయాలని తీర్మానించింది.

—:o:—

హనోయ్ వైఖరి మారాలి : జార్జ్ బుండీ స్పష్టీకరణ

వియత్నాంలో యుద్ధం ఆగిపోవు చర్చలు ప్రారంభం కావాలంటే ఉత్తర వియత్నాం ప్రభుత్వ వైఖరితో మార్పు అవసరమని అమెరికా అధ్యక్షుని దేశరక్షణ వ్యవహారాలలో ప్రధాన సహాయకుడైన జార్జ్‌బుండీ నే దిక్కడ స్పష్టీకరించారు.

పోప్ ప్రతినిధుల దౌత్యకృషి

క్రిస్మస్‌లోపలనే వియత్నాం సంవత్సరాది సందర్భంలో కూడా యుద్ధ విరమణకు ఒప్పించటానికై పోప్‌పాల్ దవుత్య ప్రతినిధులు వియత్నాం నాయకులను సంప్రదిస్తున్నట్లు ఇటాలియన్ పత్రిక "లాస్టాంప్" నిన్న ప్రకటించింది.

రష్యా వైఖరి మారబోదు : సోవియెట్ పత్రిక హెచ్చరిక

మాస్కో : "సోషలిస్టు దేశాలు, ప్రత్యేకించి ఉత్తర వియత్నాంపై, అమెరికా దురాక్రమణ దాడులు కొనసాగినంతకాలం శాంతియుత పరిష్కారం విషయంలో రష్యా వైఖరి సడలే అవకాశాలు మృగ్యమని" ఇంటర్నేషనల్ ఎఫైర్స్" అనే సోవియెట్ పత్రిక హెచ్చరిక చేసింది.

వియత్నాంపై దురాక్రమణ, దక్షిణ అమెరికా పెత్తనానికి "జాన్సన్ విధానాలు" సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను చీలదీయటానికి అమెరికా ఎత్తులు అనేవన్నీ కూడా సామ్రాజ్యవాదులు తమ పోటీకి ప్రతీకారంగా తలపెట్టినవేనని ఇది కొనసాగించినంతకాలం శాంతియుత సహజీవనం కాంక్షగానేఉండిపోగలదని అవగాహనకేర్పరిచింది.

భారత్‌కు ఆహారధాన్యాల సప్లై: కెనడా సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 29:

భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆహార క్లిష్ట పరిస్థితి దృష్ట్యా, భారత్‌కు అత్యవసర ప్రాతిపదికపై ఆహార ధాన్యాలను సరఫరా చేయడానికి కెనడా అంగీకరించినదని ఇక్కడి అధికార వర్గాలవారి ద్వారా తెలియవచ్చింది.

ఇందుకు సంబంధించిన కార్యక్రమం వివరాలను, ఢిల్లీ, ఒట్టావా ప్రభుత్వాలు రూపొందించుకొనవలసివుంది. వ్యవసాయశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇటీవల ఆహారధాన్యాల సహాయంకోసం కెనడా ముడిపదార్థాలను సరఫరా చేస్తారు. (నాఫెస్)

రూపు నిర్ణయించేశారు.

కెనడా నుంచి వచ్చే ఆహారపదార్థాలలో గోధుమలుతోపాటు, గ్రీనుపదార్థాలు కూడా వుంటాయని తెలుస్తోంది.

భారత్‌లో విస్తారమైన ఉత్పత్తి చేయడం కోసం కెనడానుంచి కొంటూ పథకంక్రింద 1966 మార్చి ఆఖరులోగా పరిపూర్ణ చెల్లింపు ఎదుతుందని అయన అన్నారు



ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈనెల 26 వ తేదీన వ్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ వి. కె. ఆర్. వి. రావు స్మారకోపన్యాసం చేసినప్పుడు తీసినప్పటి దృశ్యం. గవర్నరు శ్రీ భాగవాన్ దీన్, వైస్—ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగార్లుకూడా వేదికపై వున్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఈ ఏడాది మరి 2 కోట్లు అప్పు

కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి నిర్వాహక మండలి నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబర్ 29 :

నాగార్జునసాగర్‌కు ప్రస్తుత బడ్జెట్ సంవత్సరంలోని పనులు పూర్తి చేసేందుకు వెంటనే 2 కోట్ల రూపాయలు అప్పు మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి విజయపురిలో జరిగిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాహక మండలి సమావేశంలో నిర్ణయించారు

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రస్తుత బడ్జెట్ కాలంలో ఈ ప్రాజెక్టు పని పై ఇంతవరకు 17 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు.

ప్రాజెక్టు నిర్వాహకమండలి కార్యదర్శి శ్రీ ఆర్. వి. మధుసూదనరావు పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ 1966 జూన్ ఆఖరుకు రిజర్వాయర్ ఎత్తు స్థాయి 490 అడుగులకు చేరగలదని చెప్పారు.

రిజర్వాయర్ ఎత్తు చివరకు 605 అడుగులు ఉంటుంది.

నాగార్జునసాగర్ కింద ఆయకట్టు అభివృద్ధి గురించి శ్రీ రావు ప్రస్తావించి బుల్‌డోజర్లు, తదితర యంత్రాలతో లక్ష ఎకరాల వరకు బాగు చేయనున్నట్లు తెల్పారు. ఆయకట్టు అభివృద్ధికి, సహకార భూమి తనఖా బ్యాంకుద్వారా అప్పుడే 1.9 కోట్ల రూపాయలు రైతులకు అప్పుగా ఇచ్చినట్లు ఆయన చెప్పారు

నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి, అందుకు సంబంధించిన ఇతర సమస్యలపై చర్చించేందుకుగాను ఒక సదస్సు ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు శ్రీ మధుసూదనరావు వివరించారు. ప్రాజెక్టు కింద నిర్వాసితులయ్యే 2 వేల కుటుంబాలకు పునరావాసం కల్పించబడుతుందని ఆయన అన్నారు. 1165 కుటుంబాలను అప్పుడే గుంటూరు, నల్గొండ జిల్లాలోని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలియజేశారు.

ఆయకట్టు అభివృద్ధి పథకాలు

1966—67 సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టు సమగ్రాభివృద్ధికి, చీఫ్ ఇంజినీర్ (కాల్వలు)తో సంప్రదించి, ముందుగా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నే డిక్కడ చెప్పారు.

ప్రభుత్వ ప్రతినిధి పత్రికలవారితో పూర్వాయకటులు కాల్వలు, ప్రాంతి కాల్వలు, మొదలైనవాటిని త్రవ్వేందుకు ప్రభుత్వం ప్రాజెక్టు అధికారులకు 25227 ఎకరాల భూమి అప్పగించినట్లు చెప్పారు. ఈ ప్రాంతానికి సంబంధించిన రూపు రుచులకు సంబంధించి 1966 మార్చి ఆఖరులోగా పరిపూర్ణ చెల్లించబడుతుందని ఆయన అన్నారు

5.79 లక్షల ఎకరాల ప్రాంతానికి కనీసం లక్ష టన్నుల ఎరువులు అవసరమని అంచనా. నాగార్జునసాగర్‌కు కేంద్రంనుంచి ప్రత్యేక కోటా సంపాదించేందుకు కృషిజరుగుతుందని ఆయన అన్నారు.

పశుసంవర్ధక కేంద్రం

రూ. 32.56 లక్షల వ్యయంతో పశుసంవర్ధక కేంద్ర స్థాపనకు ఒక పథకం రూపొందించారు.

ఈ కేంద్రంలో 1000 పశువులు—పుంటాయి. మిర్యాలగూడెం తాలూకా బాబాసాహెబ్‌పేటలో ఈ కేంద్రం నెలకొల్పుతారు. 1966 మార్చిలోగా ఈ కేంద్రం ప్రారంభం కాగలదని భావించబడుతున్నది.

1966—67 లో అభివృద్ధిచేసే 5.79 లక్షల ఎకరాలలో 1.65 లక్షల ఎకరాలలో వరి వేస్తారు. ధాన్యం ఉత్పత్తి 1.14 లక్షల టన్నులు వుంటుంది. ఆయకట్టు ప్రాంతంలో ధాన్యం ఆదేందుకు గిడ్డంగులతోసహా 13 బియ్యం మిల్లులు స్థాపించడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రం అనుమతి పొందింది. ఈ మిల్లు నిర్మాణ వ్యయం కేంద్రం భరిస్తుంది. 1966 ఏప్రిల్‌కు ముందుగానే ఈ మిల్లు పనిచేయడం ప్రారంభించబడుతుందని భావించబడుతున్నది.

1965—66 సంవత్సరంలో నిర్వాసితుల పేటలో 4 లక్షల వ్యయంతో ప్రైవేట్ పారిశ్రామికవాటిక నెలకొల్పడానికి సంకల్పించారు. ఈ వాటికలో 20 పారిశ్రామిక విభాగాలు ఏర్పాటు చేయబడ్డాయి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంవల్ల అనుకొన్న ఫలితాలు చేకూరాలనుకొన్నట్లయితే, నిర్మాణ కార్యక్రమం పూర్తి అయ్యేవరకుటికి, మొత్తం 20.51 లక్షల ఎకరాల ఆయకట్టును కూడా పూర్తిగా అభివృద్ధిపరచడం అవసరం.

ఈ అభివృద్ధి పథకాలలో పెట్టుబడి, నాల్గవ ప్రణాళికాకాలంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అభివృద్ధికోసం, అన్ని శాఖాధికారులతో సంప్రతించి మీదటనే ఒక సమగ్రప్రణాళికను రూపొందించి, ప్రణాళికా శాఖ పరిశీలనకు పంపించారు.

నాగార్జునసాగర్‌కు రెండు వైపులా లోకలైజేషన్ చేయవలసిన భూమి 16.16 లక్షల ఎకరాలు, కుడికాల్వ కింద వున్న 11.74 లక్షల ఎకరాలలో అప్పుడే 9.93 లక్షల ఎకరాలను లోకలైజేషన్ (ఆయకట్టు) కిందకు తీసుకువచ్చారు. మిగిలిన 1.81 లక్షల ఎకరాలను లోకలైజేషన్ కిందకు తీసుకువచ్చే పని 1966 మార్చిలోగా పూర్తి అవుతుంది.

ఎడమకాల్వకింద లోకలైజేషన్ తొలగు పూర్తి అయింది.

భూమిపాలు గురించి అధికార ప్రతినిధి ప్రస్తావించి భవిష్యత్తులో ఆయకట్టు ప్రాంతంలో రైతులకు విత్తనాల అవసరం తీర్చేందుకు ప్రాజెక్టుకు ఇరువైపులా 1965—66 సంవత్సరంలో రెండు విత్తనాల క్షేత్రాలు నెలకొల్పడానికి సంకల్పించినట్లు పేర్కొన్నారు. వీటిని నెలకొల్పేందుకు రు. 20 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ క్షేత్రాలు 1966 జూన్ నుంచి పనిచేయగలవని భావించబడుతున్నది.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాస వసతి

సంఘం ఏర్పాటు; ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 29 : శ్రీశైలం ప్రాజెక్టుక్రింద నిర్వాసితులయ్యే కుటుంబాలు పునరావాసానికి అనుకూలమైన చర్యలను రూపొందించేందుకు రెవిన్యూ బోర్డులోని, అందులో సభ్యుడు అధ్యక్షులుగా, ప్రాజెక్టుల అభివృద్ధి కమిషనర్ సభ్యుడుగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ సంఘం 1966 ఫిబ్రవరినాటికి తన నివేదిక సమర్పించగలదని అనుకుంటున్నారు.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు. సంఘంలో కొందరు అధికారులు, అనధికారులు కూడా సభ్యులుగా ఉన్నారని ఆయన అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టుకోసం సుమారు 94 వేల ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఇందువల్ల 52 వేల కుటుంబాలకు నివాసం పోతుంది.

ఇంద్రనీలమణుల చోరీ

బొంబాయిలో ముగ్గురి అరెస్టు

బొంబాయి, డిసెంబరు 29—బొంబాయి పోలీసులు సుమారు 25,000 రూపాయల విలువగల ఇంద్రనీలమణుల స్మగ్లింగు అని పోయిన 7 గంటలలో తాము స్వాధీనం చేసికొన్నట్లు తెలియజేశారు. ఒక వ్యాపారస్థుడు బస్సులో ప్రయాణం చేస్తుండగా, ఆ ప్యాకెట్ అపహరించబడింది.

పెక్కు నాగవిద్రోహుల వధ

రక్షణ దళాలతో జరిగిన పోరులో

షిల్లాంగ్, డిసెంబరు 29 : అస్సాంలోని కచార్ జిల్లాలో నిన్న మధ్యాహ్నం నాగవిద్రోహులకు భారత రక్షణదళాలకు జరిగిన భీకర పోరాటంలో చెప్పుకోదగినంతమంది నాగవిద్రోహులు హతులైయ్యారు.

నేటి ఉదయంవరకు ఈ పోరాటం కొనసాగుతూనే ఉన్నదని అధికారవర్గాలవారు నేడు తెలియజేశారు.

ఈ పోరాటంలో సంభవించిన ప్రాణాల నష్టం రాలు ఇంతవరకు తెలియలేదు.

ఆయుధాలు మందుగుండుసామగ్రి సంపాదించేందుకై సుమారు 200 మంది విద్రోహులు కాల్బలం విమాన బృందాన్ని లతిక్రమించి తూర్పు పాకిస్తాన్‌కు వెళుతుండగా కొచర్‌జిల్లాలోని బ్రిట్ బంక్షర్‌రోడ్ మిలిక్ కొండలు, మణిపూర్‌లోని నిన్న మధ్యాహ్నం లక్ష్యదళాలు వారిని అడ్డుకొన్నారు. ఈ పోరాటం అనేక గంటలు కొనసాగింది. ఈ ఉదయం వరకూ జరుగుతూనే ఉన్నది.

ఆ పోరాటం అనంతరం నాగవిద్రోహులు టెమెంగ్‌లాంగ్ సబ్ డివిజన్‌లోని చిక్కటి అడవులలోనికి పారిపోయారు.

అస్సాంనుండి పాకిస్తాన్‌కు నాగవిద్రోహులు తిరిగి వెళ్లకుండా రక్షణదళాలు గట్టి చర్యలు తీసుకుంటున్నాయి.

వియత్నాంపై ఎదురు దాడి

సైగాన్‌లోని అమెరికన్ సేనలకు కాంబోడియా హెచ్చరిక

నామ్‌పెన్, డిసెంబరు 29:వియత్నాంలోని అమెరికన్ సేనలు సరిహద్దు దాటివస్తే ఎదురుదాడి జరపాలని కాంబోడియా నేషనల్ కాంగ్రెస్ (ప్రజా ప్రతినిధులసభ) నిన్న తీర్మానించింది.

కాంబోడియాలోకి అతిక్రమణ జరిగితే, దురాక్రమణదారుల ఆదీనంలోని ప్రాంతంపై తమ సాయుధ బలాలు ఎదురుదాడి జరపగలవని ఈ తీర్మానం హెచ్చరిక చేసింది

అవసరమని భావించినప్పుడు వీట్‌కాంగ్ గెరిల్లాలను కాంబోడియాలోకి తరిమి వెంబడించటానికి వియత్నాంలోని అమెరికన్ బలగాలకు అనుమతి పొందాయని డిసెంబర్ 21 వ తేదీ అమెరికన్ అధికార ప్రతినిధి ప్రకటించారు.

ఇండో చైనాలో జెనీవా ఒప్పందం సమితి నియమావళిని అమలు జరపగల సమితి సభ్యులు, జెనీవా సభ లో కాంబోడియా ఒప్పించలేక పోయిందనే సంగతి వివరించింది.

వీట్‌కాంగ్ బలాలకు కాంబోడియా సహకారం వినిపించుకుంటున్నదన్న ఆరోపణలను నిరాకరిస్తూ, తాము తటస్థంగానే ఉన్నామని తీర్మానం పేర్కొన్నది.

మదతుకు చైనా వాగ్దానం

పెకింగ్ :—అమెరికన్ సామ్రాజ్యవాదులు వారి భృత్యులు దురాక్రమణ జరిపేందుకు కాంబోడియాకు తాము సర్వ విధాల సహాయపడుతామని కమ్యూనిస్టుచైనా ప్రకటించింది.

కాంబోడియాపై అమెరికా సామ్రాజ్యవాదులు బెదరింపులు ఖండిస్తూ చైనా విదేశాంగ శాఖ ప్రకటన చేసినట్లు సమగ్ర వార్తా సంస్థ పేర్కొన్నది.

—:o:—

రొడీషియాలో 200 మంది ఆఫ్రికన్ల హత్య

పారిస్, డిసెంబరు 29—రొడీషియాలో శ్వేతజాతి వర్గం అక్రమంగా అధికారం చేపట్టినప్పటినుంచి ఇంతవరకు 200 మందికిపైగా ఆఫ్రికన్లను దారుణంగా వధించారని రొడీషియా ఆఫ్రికన్ జాతీయ వాదులకు ప్రతినిధి నిన్న ఇక్కడ ప్రకటించారు

ప్రస్తావిస్తూ ఆఫ్రికన్ విద్యార్థుల మధ్య సభలో ప్రసంగించే నిమిత్తం అప్పానింగ్ నందులను అరెస్టుచేసి తా నిక్కడికి వచ్చినట్లు జింబాబ్వే ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ నాయకుడు డేవిడ్ ముసపా పేర్కొన్నారు.

నాగవిద్రోహులతో ప్రధాని చర్చ

షిల్లాంగ్, డిసెంబర్ 29 : నాగవిద్రోహులతో ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఢిల్లీలో జనవరి 17, 18 తేదీలలో చర్చలు జరుగగలని నమ్మకంగా తెలుస్తున్నది.

ఆవడి ఫ్యాక్టరీనుండి తొలిటాంకు విడుదల

దేశరక్షణలో ముఖ్య ఘట్టమని చవాన్ ప్రశంస

మద్రాసు, డిసెం: 29

భారతదేశంలో నిర్మితమైన మొట్టమొదటి టాంకు నేడు ఆవడిలోని భారీ రవాణా సాధనాల కర్మాగారం నుండి బయటకు వచ్చింది.

"ఇది ఎంతో సంతృప్తికరమైన దినం" అని ఆ టాంకు ఆవేగంతో కర్మాగారంనుండి వెలుపలికి రాబోతున్నది. తిలకించిన రక్షణమంత్రి శ్రీ చవాన్ అభివర్ణించారు. ఈ కర్మాగారానికి శంకుస్థాపనచేస్తూ మరో మూడుసంవత్సరాలలో మొదటి ట్యాంకు తయారుకాగలదని తాము చేసిన వాగ్దానం నెరవేరిందని రక్షణ మంత్రి అన్నారు.

ఈ కర్మాగారంలో పనిచేసే వారికేగాక, దేశప్రజలందరికీ యీ దినం శుభదినం. నేడు యీ కర్మాగారంనుండి బయటకు వచ్చిన మధ్యతరగతిటాంకు దేశరక్షణలో ఎంతో ప్రాముఖ్యతవహించుతుంది అని శ్రీచవాన్ అన్నారు.

దేశమైక్యతపెంచి నిర్మించే బలం ఒక్క శత్రుదురాక్రమణ వాంఛను అణచిపెట్టగలదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఢిల్లీ సాయంత్రం ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, డిసెంబర్ 28

ప్రారంభం ధర	26 60
ముగింపు ధర	

జ్యోతిష్యము

అదృష్ట జీవితమున్నదా? తెలుసుకొనేవారు పోస్టుకార్డుపై ఒక పందుపేరు, సుమారు వయస్సు, పూర్తిపేరు, అడ్రసులో వ్రాసి పంపండి. కేరళ జ్యోతిష శాస్త్రప్రకారం వ్యాపారం, ఉద్యోగం, వ్యవహారములు, వివాహం, సంతానం, స్త్రీ సుఖములు, లాటరి, అదృష్ట మడియలు, దూరయాత్రలువగైరా వివరములు 12 నెలలకు కుష్టముగా వ్రాసి రు.2–75కు వి.పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతి చెందిన— ఎం. షరీఫ్ జ్యోతిషి, పిత్తూరునారాలోట, గుంటూరు. (ఎ,సి.)

అనేక వ్యాధులమీద పని చేయు ఒకే దివ్యౌషధం

శివమాణిక్యప్రసాద్ 80 బిళ్లలు రు 15/- స్పెషల్ క్లాసు రు25/-

మధుమేహం, మేహ మచ్చలకు - ప్రత్యేకత.

అతి మూత్రం, సుగర్ Diabetes రక్తపు పోటు తగ్గించి నరములకు విశేషబలం చేయును. మేహ మచ్చలు, చెవుడళవరి, చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు పోవును. ఉబ్బసం, ఆందోళనం, స్త్రీల ఋతుదోషం, తెల్లకుసుమ, మేహం పోవి అస్సలు. జబ్బీర్లం, మలబద్ధం పూర్తి బాగు చేయును.

అల్లుడుగార్ని ఈక్రింద స్థలములలో సంప్రదించి కావలసినవి తీసుకొనవచ్చును.

సంప్రదించువేళలు: ఉ. 7 గం. సా. 4 గం. మధ్య. సంప్రదించుటకు రుసుం రు3/–లు

కలుసుకొనుట: 30&31–12–65 న్యూ మైసూరుకేఫ్ కెంచగూడ రోడ్డు.

హైదరాబాదు: 2&3–1–66 తాజమహల్ హోటల్, కింగ్‌కోటి.

కరీంనగర్: 5–1–66 హోటల్ నటరాజ్.

కాకినాడ: 6–1–66 రవివర్మ వారి సత్రం.

రాజమండ్రి: 9–1–66 మంత్రిప్రగడవారి సత్రం.

విజయవాడ: 10&11–1–66 హోటల్ వసంత (టర్బర్ సత్రం)

పెద్దింటి శివప్రసాదశాస్త్రి, రాజమండ్రి–1.

ఏలూరు, నరసాపురం, ఏలూరు, కాకినాడ, రాజమండ్రి, మచిలీపట్నం, గుంటూరు, వెల్లూరు ప్రజల సౌకర్యార్థం ఏర్పరచిన

కార్యక్రమము

మీ జబ్బులకొరకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ

వద్దకు వచ్చి సంప్రదించండి

తేదీలు: 1 జనవరి (ఉ. 7.30 నుండి సా. 1.00 మరియు సా. 4.00 నుండి 7.00), 2 జనవరి (ఉ. 7.30 నుండి సా. 1.00 మరియు సా. 4.00 నుండి 7.00) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు, ఫోన్ : 35591.

3 జనవరి (ఉ. 7.30 నుండి సా. 7.00) హోటల్ నటరాజ, బోర్డింగ్ లాడ్జింగ్, స్టేషన్‌రోడ్, ఫోన్:

4 జనవరి (ఉ. 7.30 నుండి సా. 7.00) మంతమహల్ లాడ్జి, ఫోన్: 30–A.

5 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) మోడర్న్‌కేఫ్ లాడ్జి, సుభాష్‌రోడ్, ఫోన్ : 261.

6 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ ఊటి, బోర్డింగ్స్, ఫోన్ : 2331.

7 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) శాంతివిహార్, ఫోన్ : 267.

తణుకు : 8 జనవరి (ఉ. 7.30 నుండి సా. 2.00) ఇంద్రభవన్ హోటల్, ఫోన్: 16.

భీమవరం : 8 జనవరి (సా. 4.00 నుండి సా. 7.00), 9 జనవరి (ఉ. 7.30 నుండి సా. 1.00 మరియు సా. 4.00 నుండి సా. 7.00) వెల్‌కం హోటల్, నువ్వతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్ : 286.

నరసాపురం : 10 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్, ఫోన్ : 181.

తాడేపల్లిగూడెం : 11 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్ అజంతా, టౌన్ రోడ్, ఫోన్ : 100.

కార్యక్రమము ఆలస్యము కాకుండుటకు: వీరు విమానంలో ప్రయాణించియుదురు.

పై కార్యక్రమము గుర్తించుకొని వారి వైద్య సలహాను పొందండి.

* గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * పరమాలదువ్యర్థత్వము * మూర్ఛ జబ్బులు * జీర్ణాశయ వ్యాధులు * అతి మూత్రము * మూలవ్యాధులు * విషరక్త దోషము * శ్వేతకుష్ఠు * సంజీవ్యాధులు ఇతర దీర్ఘకాలిక అనేక వివారణలకు :

KALPA PHARMACY
NAVARATNA CHOWK
JULLUNDUR CITY
(EAST PUNJAB)

KP-NP-12

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం (43) 1965–66

ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు అర్హత గల అభ్యర్థులను పరస్పరవిమర్శనకొరకై 27–1–66 తేది సా. 5.00 గంటల వరకు దరఖాస్తులు దాఖలు చేయకోరబడుచున్నవి.

(1) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ & మునిసిపల్ ఇంజినీరింగ్ సర్వీసులందు మెకానికల్ ఎక్స్‌పర్ట్స్—ఇద్దరు. జీతము స్కేలు: రు.350–25–600–30–750.

(2) ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సర్వీసు నందలి ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు ప్రిన్సిపాల్లు— ఇద్దరు. జీతము స్కేలు: 350–30/2–440–40/2–600.

(3) ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సర్వీసు నందలి డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్స్‌యొక్క లెదర్‌వింగ్‌నకు మెకానిక్—మెకానిక్—ఒకరు. జీతము స్కేలు: 325–20–425–25–700.

అర్హతలు : ఈ క్రింద తెలిపిన అర్హతలు లేక వానికి సమానమైన (ఇండియన్ లేక ఫారిన్) అర్హతలు పొందియుండవలెను.

I. మెకానికల్ ఎక్స్‌పర్ట్ : (1) యే యూనివర్సిటీ నుండి గాని ఎలక్ట్రికల్ లేక మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ (2) నీటి సరఫరా మరియు మురుగునీరుపారుదల స్కీములందు ఉపయోగించు ఎలక్ట్రిక్ పంపులతో పని చేయుటకున్న మరియు వాని డిజైనులు నిర్మాణమునలు చేయుటకున్న, బాయిలర్లు, స్టీమ్ ఇంజన్లు, ఇంటర్నల్ కంబషన్ ఇంజనులు మరియు ప్లంబర్ & సెంట్రిఫ్యూగల్ సమూహాల పంపులవంటి యంత్ర పరికరముల నెంకొల్పి నడిపించు పనులకు ఇంజినీరుగా ఎదు యేండ్ల ప్రాక్టికల్ అనుభవము పొంది యుండవలెను. (3) అన్ని విధములైన ఈ క్రింది పనులందు నిపుణుడుగా ఉంటూ ఉద్యోగమునకు అర్హుడుగా ఉండవలెను. (ఎ) స్థానిక అధికారుల తరపున అన్ని రకములైన పంపింగ్ యూనిట్లను నెలకొల్పుటకు, వోవరాల్ చేయుటకు, మరమత్తులు చేయుటకున్న తగ్గ ఖర్చేసి రిపోర్టులు పంపకొనుటకున్న తెలిసి యుండవలెను. (బి) మూసరం టెండింగ్ ఇంజినీర్ పబ్లిక్ హెల్త్ వారికి హాయిముగా స్పెసిఫికేషన్లు, డిజైనులు తయారు చేయగలిగి టెండర్లు పరిశీలించగలిగి యుండవలెను. (4) ఇంజినీరింగ్ వర్క్సుషాపునందు కనీసము నాలుగు యేండ్లకు తక్కువ గాని ప్రాక్టికల్ తర్ఫీదు పొందియుండవలెను.

II. ప్రిన్సిపాల్సు — ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్ : — (i) యే యూనివర్సిటీ నుండి గాని పొందిన ఇంజనీరింగ్ డిగ్రీ లేక ఆంధ్రప్రదేశ్ టెక్నలాజికల్ డిప్లొమా ఎగ్జామినేషన్ బోర్డువారి డిప్లొమా (ii) డిగ్రీ లేక డిప్లొమా పొందిన తరువాత డిగ్రీ హోల్డర్లు నాలుగుయేండ్ల కాలమున్ను, డిప్లొమా హోల్డర్లు ఆరుయేండ్ల కాలమున్ను ప్రముఖమైన వర్క్సుషాపు నందుగాని లేక పారిశ్రామిక సంస్థ యందుగాని ప్రాక్టికల్ శిక్షణ పొందియుండవలెను. ఇందులో రెండు యేండ్ల కాలము సర్టిఫికేట్ స్టాండర్డు తరగతులకు ఇంజినీరింగ్ వృత్తులు/సబ్జక్టుల బోధించిన అనుభవము ఉండవలెను. (iii) సమ్మరము, ఫౌండరీ, ఫిట్టింగ్ మరియు మెషిన్ షాపు మరియు వడ్రంగివంటి ప్రధానమైన ఇంజినీరింగు వృత్తులయందు సమగ్రమైన పరిజ్ఞానమున్ను మరియు లఘు పరీక్షలు లేక కుటీర పరీక్షలు పనిచేయు విధానము నందు పరిజ్ఞానమున్ను కలిగియుండవలెను.

గమనిక : అవసరమైన ప్రాక్టికల్ అనుభవముగల అభ్యర్థులు లభించనప్పుడు పై అనుభవము లేని అభ్యర్థులనే ఎన్నుకొనవలసియున్నది.

III. మెషిన్ మెకానిక్ : (i) యే యూనివర్సిటీ నుండి గాని పొందిన మెకానికల్ ఇంజినీరింగ్ బి. ఇ. డిగ్రీ లేక ఆంధ్రప్రదేశ్ స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి మెకానికల్ ఇంజినీరింగ్ డిప్లొమా పొందియుండవలెను. (ii) యంత్ర పరికరములను నెలకొల్పుటయందు, క్రమస్థితిలో నుంచుటయందు డిగ్రీ హోల్డర్లకు మూడుయేండ్ల ప్రత్యక్షానుభవమున్ను, డిప్లొమా హోల్డర్లకు యేడు యేండ్ల అనుభవము, అందులో యంత్ర పరికరములనెలకొల్పుట, క్రమస్థితిలో నుంచుటయందు బదులేండ్ల ప్రత్యక్షానుభవమున్ను ఉండవలెను.

వయస్సు : ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రిన్సిపాలుగా నియమింపబడువారికిని మరియు మెషిన్ మెకానిక్‌గా నియమింపబడు వారికిని తేది 1–7–1965 నాటికి 18 యేండ్లకు పైన 35 యేండ్లకు లోపు ఉండవలెను. మెకానికల్ ఎక్స్‌పర్ట్‌గా నియమింపబడువారు మాత్రము 40 ఏండ్లకు లోపుగా నుండవలెను. వయోపరిమితిలో తగ్గింపులు పొందు వర్గములకు చెందిన వ్యక్తుల వివరములు కమిషన్‌వారిచే "అభ్యర్థులకు సూచన సలహాలు, వగైరాలు" యందు ప్రచురింపబడి యున్నది.

ఫీజు : చెల్లించవలసిన ఫీజు రు. 15.

దరఖాస్తులలో పనిచేసినవారు (బి. ఎస్. ఎ. యందు పనిచేసిన వారితో సహా) మరియు ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు, ఏబిసి ప్రాంతములోని అదివాసీవారుల తెగలకు చెందినవారు ఈ ఫీజు చెల్లించనక్కరలేదు.

దరఖాస్తు ఫారములను మరియు పూర్తి వివరములను సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్‌వారికి పై ఉద్యోగము పేరు తెలియపరుచుచూ వ్రాసి పొందవచ్చును. ఇట్లు వ్రాయునప్పుడు అసిస్టెంటు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారికి చెల్లించబడునట్లు రు. 1—00 విలువగల స్టాంప్డ్ ఇండియన్ పోస్టల్ అర్డరును మాత్రము, స్వంత అడ్రసు వ్రాసి 0—25 పైసలు స్టాంపు అంటించిన 25cm x 10cm కవరును జతపరిచి పంపవలెను. సరియైన పద్ధతిలో పంపని అభ్యర్థనలు గమనింపబడవు.

తాష్కెంటు చర్చలు

బచ్‌రాజ్‌వ్యాస్ హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 29: యుద్ధ క్రమణదారునికి, మన దేశానికిమధ్య తాష్కెంటులో రహస్య సమావేశం ఏర్పాటు చేస్తున్నంతమాత్రాన ఉదాసీన వైఖరి వహించిన వలదని భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజవ్యాస్ ప్రజలను హెచ్చరించారు. శ్రీ వ్యాస్ నిన్న సాయంత్రం ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, పాకిస్తాన్ 3 వేల సార్లకు పైగా యుద్ధవిరమణ అతిక్రమణలు జరిపిందని, దీనినిబట్టి పాకిస్తాన్ శాంతికాముకత్వం అర్థం చేసుకోవచ్చునని అన్నారు.

ప్రసంగంలో మాజీ హిక్కులు ప్రజాస్వామ్య పరిరక్షణను కృషిచేస్తున్న దేశంలో భారత్ ప్రముఖమైనదనీ, కాపున యుద్ధాన్ని పారాటాన్ని, స్వతంత్ర పూర్వబెంగాల్ అవతరణను భారత్ బాహాటంగా పట్టుతున్నివ్వాలని శ్రీ వ్యాస్ పేర్కొన్నారు.

భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజవ్యాస్ రైలులో నిన్న ఇక్కడ కాచిగూడా రైల్వేస్టేషన్‌కు రాగానే ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర జనసంఘం సంఘటనా కార్యదర్శి శ్రీ గోపాలరావుఠాకూర్, శ్రీ వ్యాస్‌వెంట వచ్చారు. నగర జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ శ్రీ వ్యాస్‌కు పుష్పమాలాలంకృతులు గావించారు. అనంతరం పలువురు కార్యకర్తలు శ్రీ వ్యాస్‌కు పూలహారాలు సమర్పించారు. రాష్ట్ర మహిళావిభాగం కన్వీనర్ శ్రీమతి వర్మని తదితర మహిళలు హారతిఇచ్చారు.

క్రిస్టమస్ రోజున మద్రాసు చేపాక్‌లో సెంట్రల్ జోనుకు ఇన్నింగ్స్ 20పరుగుల తేడాతో వోడించి దులీప్‌ట్రాఫీ గెలుచుకున్న దక్షిణమండలం జట్టు కెప్టెన్ జయసింహ, పటౌడీనవాబ్ (కెమెరాకు ఎదురుగాను, జయసింహకు కుడిగానున్నవ్యక్తి) ట్రాఫీ తీసుకొంటున్నట్టిటి చిత్రం

విజయవాడ వార్తలు

'పాకిస్తాన్ దురాక్రమణ' నృత్య ప్రదర్శనం

విజయవాడ, డిసెంబరు 29—'నాట్యాచార్య' శ్రీ కోరాడ నరసింహారావు నిన్న రాత్రి ఇక్కడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో 'పాక్ దురాక్రమణ' అను యక్షగాన నృత్యం ప్రదర్శించారు. రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన ఈ ప్రదర్శనానికి కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. డివిజనల్ రేడియో ఇంజనీయరు శ్రీ జి. కె. మూర్తి స్వాగతం పలుకుతూ రాష్ట్రం మొత్తం మీద 6 ప్రదేశాలలో ఈ ప్రదర్శనాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియచేశారు.

సభాధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు తమ ప్రసంగంలో ఇటువంటి ప్రదర్శనలు పట్టణాలలో కన్నా గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయటం ఎంతో అవసరం అన్నారు. గ్రామీణులకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరంగా వుంటాయన్నారు.

నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు ప్రసంగిస్తూ, కళ ప్రయోజనం దేశాభ్యుదయమే అన్నారు. అనేక యక్షగానాలు కూచిపూడి నాట్యకళలలో ఉన్నాయని, పురాణ గాథలనుంచి ఆ యక్ష గానాల కథా వస్తువు సేకరించబడిందని, కాని ఇటువంటి కథా వస్తువును నిర్ణయించుకునియక్షగానం రచించుకొని నృత్య నాటికగా ప్రదర్శించటం ఇదే ప్రప్రథమం అన్నారు. ఈ ప్రయత్నాన్ని సహృదయులు ఆశీర్వదించి, అమూల్య సలహాలతో సహకరించినట్లయితే ఇంకా మెరుగులు పెట్టి ఈ యక్షగానాన్ని ప్రదర్శించ ప్రయత్నిస్తామని అన్నారు. తోడి కళాకారులను పరిచయం చేశారు. లయన్స్ క్లబ్ తరపున శ్రీ ఎ. వెంకటేశ్వరరావు నాట్యాచార్యులకి పుష్పమాలలు సమర్పించి అభినందించారు.

జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ బి. అన్నాధరావు వందన సమర్పణ చేశారు.

విజయవాడ సహకార సెంట్రల్ స్టోర్సు

విజయవాడ, డిసెంబరు 29—విజయవాడకో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు నూతన డైరెక్టర్లు ఇక్కడి స్టోర్సు కార్యాలయంలో శ్రీ కొట్ట సుబ్రహ్మణ్యము అధ్యక్షతన సమావేశమై శ్రీ కోగంటి జనార్దనయ్యగారిని అధ్యక్షులుగను, శ్రీ వెలగాటి రామయ్యగారిని ఉపాధ్యక్షులుగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం గత రెండు సంవత్సరాలుగ స్టోర్సు అధ్యక్షులుగా శ్రీ జి. ఎన్. రాజా చేసిన సేవను ప్రశంసించి వారిని అభినందించారు. ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినందులకు తమ సంతోషాన్ని ప్రకటించి శ్రీ జి. ఎన్. రాజా హాజరైన సభ్యులకు ధన్యవాదాలు సమర్పించారు.

సైకిల్ రిక్షా ఓనర్సు అసోసియేషన్

విజయవాడ సైకిల్ రిక్షా ఓనర్సు ఎసోసియేషన్ వార్షిక సమావేశ ఇక్కడ శ్రీ కొత్తూరి కోటిరత్నం భవనంలో శ్రీ బైపిళ్లనారాయణరావు అధ్యక్షతన జరిగినూతన సంవత్సరానికి శ్రీయుతులు బైపిళ్లనారాయణరావు (అధ్యక్షులు) తేళ్ల వెంకటేశ్వరరావు (ఉపాధ్యక్షులు), స్వామిసెట్టి హనుమంతరావు (ప్రధాన కార్యదర్శి), గోగినెట్టి నూకయ్యరావు (సంయుక్త కార్యదర్శి), తూమాటి నరసింహం (కోశాధికారి)గా ఎన్నుకున్నారు. మరో 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సైకిల్ రిక్షా ఓనర్లు, ట్యూబులు నిరతి ధరలపై పంపిన రిపోర్టులను శ్రద్ధగా పరిశీలించి క్రమపద్ధతిన చర్యలకు పూనుకున్న సివిల్ సప్లయిస్ అధికారిని అభినందిస్తూ, ప్రస్తుతం సైకిల్ రిక్షా, టైర్లు రు. 20.00 లకు ఇతర గ్రామస్తులకు అమ్ముతూ విజయవాడ పట్టణంవారికి అమ్మకుండా, కొన్ని పంచర్ రిక్షాలు తిరగకుండా చేస్తున్న సైకిల్ డీలర్ల నిరంకుశ వోటిని తీవ్రంగా నిరసిస్తూ తీర్మానించారు.

చర్య వైశ్య మహాసభ

విజయవాడ, డిసెంబరు 28—ఆంధ్రప్రదేశ్ అర్య వైశ్య సమితి తాలూకు సాధారణ సభ్య సమావేశం జనవరి 2 వ తారీఖు మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ కుమార పట్టిస్వామి అధ్యక్షతన భవానీపురం శ్రీ కనకదుర్గా ఛాయాదేవి ఆడిటోరియంలో జరుగనుంది.

ఆంధ్రా యూనివర్శిటీ - నోటిఫికేషన్

1966 మార్చిలో జరుగవలసియున్న ఈ క్రింది పరీక్షలు అయినవారికి తెలియగ తెలియపరిచే తేదీలనుండి ప్రారంభించబడును. సదరు పరీక్షలకు హాజరుగానుదరఖాస్తు చేసియున్న అభ్యర్థులు తాము ఎన్నిక చేసికొనియున్న పరీక్షా కేంద్రములను పరీక్ష ప్రారంభమునకు మూడురోజులు ముందుగా వెళ్లి అచట కేంద్రములకు చీఫ్ సూపరింటెండెంట్లను లగిన నివారణ పత్రములు దాఖలు చిన్న హాల్ టికెట్లను పొందవలెను.

మెట్రిక్యులేషన్, హోరియంటల్ టైటిల్స్, ఇ.ఎ., బి.ఎస్.సి., బి. కామ్., బి. ఎస్సి.(హోమ్‌సైన్స్) (క్యూరెటరీషిప్)	7—3—66
బి. ఎ., బి. ఎస్సి.,(లిజ్జిలు లెగులేషన్స్ రెండవ సంవత్సరాలవు పరీక్షలు. *	14—3—66
ప్రీ యూనివర్శిటి	21—3—66

* III మరియు I సంవత్సరముల పరీక్షలు లభించిన II వ సంవత్సరపు పరీక్షలు ప్రారంభమగును. (పై అర్హతలు)

యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు. తే. 18—12—65. } పి వి వి శేషగిరి. రిజిస్ట్రార్

వైద్యము

సర్వ మొండి వ్యాధులకు— కడుపునొప్పి, తల నొప్పి, పక్షవాతము, చర్మవ్యాధులకు ఉత్తమ చికిత్సపొందండి. నాడిపరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. వైద్యుడు: రావూస్ ప్రాక్టిక్స్ 6–2–961, హైదరాబాద్, హైదరాబాద్–2.

కావలెను

ది ఆల్ ఇండియా ఆర్యవైశ్య సమాజము వారి తిరుమల రామానుజ కూటమునకు కేర్‌టేకర్ లేక మేనేజరు సుమారు నెలకు రు. 100/—ఆ జీతము మీద కావలెను. రు. 500/—ఆ డిపాజిట్టు కట్టగల వైశ్యులు లేక బ్రాహ్మణులు మాత్రమే ధరఖాస్తులు పోస్టు బాక్సు నెం. 1625, మద్రాసు—1 కి పంపగోరెదము.

ప్రకటన

గుంటూరు, ఎమ్. జి. బ్రదర్స్‌లో మేనేజరుగా పనిచేయుచుండిన శ్రీ కె. కృష్ణమూర్తిగారు తమ ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చారు. వారి రాజీనామా అంగీకరింపబడి, ఉద్యోగవిధుల నుండి కూడ విముక్తి గావింపబడిరి. ఈ ప్రకటన ప్రజలందరి ఎరుక నిమిత్తము ఇవ్వబడినది.

ఎమ్ జి. బ్రదర్స్,
గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మద్రాసునుండి హైదరాబాదు లారీద్వారా పాతగన్నీ బాగులు, పాతకార్టులు రవాణా చేయుటకు ప్రకటించబడిన రెండు నోటీసుకు సవరణ.

18—2—1965 తేది విజయవాడ మరియు మద్రాసు ఎడిషన్ "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పేపర్లలో పై తెలిసిన విషయమును గూర్చి ప్రకటించబడిన రెండు నోటీసు తొలివాక్యములో "27—12—65 మధ్యాహ్నం 3—00 గం." అనుటకు బదులుగా "1966 జనవరి 7 వ తేది ఉదయం 10—30 గంటలు" అని చదువుకొనగోరడమైనది.

గురుదాస్,
తేది : 24–12–65 | డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్స్ సర్వే లాండ్ రికార్డ్స్.

తిరుమలతిరుపతి దేవస్థానములు

తిరుపతి

రెండిరు దొడిగింపు ప్రకటన

66 పొడుగు నోటు. బి. బ్రౌన్ క్రాఫ్ట్ పేపరులో 11½" X 15" సైజుగల కవర్లు 3,00,000 (మూడు లక్షలు) దస్తులుచేయుటకు మరియు 3½" X 4" సైజుగల "మహాప్రసాదం" కవర్లు (ఇంపాస్డ్ పేపరు) దస్తులుచేయుటకు పిలువబడిన టెండర్లు ఆహ్వానించిన 25—12—1965 తేదీ సా. 4—00 గంటలనుండి 15—1—66 తేదీ సా. 4.00 గం. వరకు పొడిగింపబడినది. శాంపిల్సు మరియు షరతులకు సంబంధించిన ఇతర వివరములకు, సాంత అడ్రసు వ్రాసిన పదహారు పంపు ఆఫీసువారికి ఆయా పనిచేయు యే దినమందైనను ఈ క్రింది సంతకపు దారునినుండి పొందవచ్చును.

(సం) కె. ఉమావతి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

రాజధాని వార్తలు

అటవీసంపద రక్షణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28 : దేశంలో, అటవీసంపద, అడవులలో చెలరేగే మంటలకు బాగా దెబ్బతింటున్నది. మామూలుగా అందరూ అనుకొనుటం, అటవీశాఖవారే ఒక శాస్త్రీయ ప్రక్రియగా, అడవులను నిప్పు అంటించి మంటలు రేపుతూ వుంటారని—రాసి ఇది శుద్ధ అబద్ధం.

సాధారణంగా ఈ అడవులలోని మంటలన్నీ ప్రమాదవశాత్తునాగాని, పశువులను, గొర్రెలను మేపుకొనేవారు, గడ్డికి నిప్పుపెడితే వర్షాలు పడ్డాక, పచ్చి గడ్డి మొలవ తొడుతూ బాగా దట్టంగా మొలుస్తుండటనే నమ్మకంతో కావాలని మంటలు పెట్టటం వలన కాని, కలుగుతూ వుంటాయి, దారిలో వేసేవారు, చుట్టలు, బీడీలు పారవేయటం మూలంగాకూడ మంటలు అంటుకోటం సంభవం.

ఈ మంటంవలన, మనకు వృక్ష సంపద దగ్ధం అవటమే కాకుండా, భూమిపైన వేసుకున్న జూడిల మూలంగా, భూమి కోత పడటం కూడా జరుగుతుంది.

ఇట్టి నష్టహేతువైన ఈ అడవి మంటల గురించి అందరికీ (ముఖ్యంగా అడవుల దగ్గరలో నివసించే వారికి) తెలియపర్చి, అటవీ శాఖవారికి, ఈ కార్యక్రమం వ్యాపించకుండా అతి కష్టే విషయంలో తోడ్పడవలసిన అవసరం గుర్తించేట్టు చేయటానికి, జనవరి మొదటి వారం అటవీశాఖవారు, అడవి మంటల నివారణవారము, జరుపుటకు, నిశ్చయించారు.

షాపు గుమస్తాల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 27—ఆంధ్రప్రదేశ్‌లో వది లక్షల మందికి పైగా వున్న షాపు గుమాస్తాలకు కనీస వేతనాలను నిర్ణయించేందుకు, ఒక పరిశీలక సంఘాన్ని నియమించవలసిందని, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్యకు ఆంధ్రప్రదేశ్ షాపు గుమస్తాల సంఘం ఒక విజ్ఞాపన పత్రాన్ని అందచేసింది.

షాపు గుమాస్తాలకు, చేనేత వనివారలకు కూడా కనీస వేతనాలను నిర్ణయిస్తూ శాసనం తెచ్చేందుకు తగిన చర్యలు తీసికోవలసిందని కూడా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

తమ కోరికల పట్ల ఆంధ్రప్రదేశ్ కార్మిక సలహా సంఘం నిర్లక్ష్యం చూపుతున్నందున ఆ సలహా సంఘంలో తమకు ప్రాతినిధ్యం అభిచేట్టు చూడవలసిందిగా కేంద్ర మంత్రిని విజ్ఞప్తి పత్రంలో షాపు గుమాస్తాల సంఘం వారు కోరారు.

నిజామాబాద్ పొంతంలో దొంగ రవాణా ధాన్యం పట్టివేత

హైదరాబాద్, డిసెంబరు 28—దొంగ రవాణా నిరోధక శాఖవారు, మంజీరానది మీదుగా మహారాష్ట్రకు 11 క్వింటాలుల బియ్యం ఎండ్ల బండ్లపైన దొంగరవాణా చేస్తుండగా పట్టుకున్నారని నిజామాబాద్ నుంచి వచ్చిన వార్తలను ఇక్కడ తెలిసింది.

రాములు, మహమ్మద్ ఖాజా, ఎల్లప్ప అనే ముగ్గురు వ్యక్తులపై ఈ సందర్భంలో కేసులు పెట్టబడుతున్నట్లుగా కూడా వార్తలు తెలుపుతున్నవి.

బోధన్‌లో ఒక బియ్యపు మిల్లుపై రెవిన్యూ అధికారులు దాడిజరిపి, దొంగతనంగా నిల్వచేసిన 40 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నారని సరియైన వార్తలను తెలుస్తోంది.

—:o:—

సభలు సమావేశాలు

బందరు ఆంధ్ర జాతీయ కళాశాల పూర్వవిద్యార్థి సంఘ వార్షికోత్సవం జనవరి 1 వ తారీఖున సాయంత్రం 5 గంటలకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన జరుగుతుంది. ఈ సందర్భంలో పూర్వవిద్యార్థి శిల్పరత్నకుడు, అంతర్జాతీయ బహుమతి గ్రహీత శ్రీ టి. వి. ఎస్. శర్మకు సన్మానం జరుగుతుంది. క్రీడాయోధులు ఎస్. టి. జి. నరసాచార్యులు, ఇంటూరి వెంకటేశ్వరరావు, భావరాజు నరసింహారావు ప్రభృతులు ప్రసంగిస్తారు.

* * *

ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు రవాణా సంస్థ ఆసుపత్రి ప్రారంభోత్సవం విజయవాడ విద్యాధరపురంలో జరుగుతుంది. సంస్థ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు ప్రారంభోత్సవం చేస్తారు. డా. టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహిస్తారు.

x x x

విజయవాడ తిరుమలతిరుపతి సమాచార కేంద్ర 11 వ వార్షికోత్సవం కేంద్ర కార్యాలయంలో జనవరి 2 వ తారీఖు జరుగుతుంది. తిరుమల తిరుపతి దేవస్థాన ట్రస్టీల బోర్డు అధ్యక్షులు శ్రీ గాదిరాజు జగన్నాథరావు అధ్యక్షత వహిస్తారు. డా. టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఎ.) ప్రారంభోత్సవం చేస్తారు.

* * *

15 సంవత్సరాల లోపు బాలబాలికలకు 3 వ తారీఖు ఉదయం 8 గంటలకు సుప్రభాత పోటీలు విజయవాడ తిరుమలతిరుపతి దేవస్థాన సమాచార కేంద్రంలో జరుగుతాయి. స్థానిక సంఘాలకు అధ్యక్షులు శ్రీ ఎం. పి. శివశర్మ బహుమతి ప్రదానోత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు.

* * *

గుంటూరు ఫారెస్ట్ ఎస్టేటుకానికి 30 వ తారీఖు ఉదయం 11.25 గంటలకు అత్యాధునికమైన సుబ్బయ్యంత్రి శ్రీరామచంద్రపురం రెడ్డి శుద్ధిస్తారు. ఆహార, నీటి పారుదల శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి కూడా పాల్గొంటారు. మంగళగిరిలో నీటిశుద్ధి కాలం బహిరంగసభ జరుగుతుంది.

జనరల్ తిమ్మయ్యమృతికి హైద్రాబాద్ నగరపాలక సంఘం సంతాపం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28 : హైదరాబాద్ నగరపాలకసంఘంవారు, జనరల్ కె. ఎస్. తిమ్మయ్య మృతికి సంతాపం తెలుపుతూ తమ సేవ తీర్మానించారు.

జనరల్ తిమ్మయ్య కుటుంబానికి నగర పాలకసంఘం తన సంతాపాన్ని వ్యక్తం చేసి, వ్యాఖ్యానపూర్వకంగా లోకాంశ్రీ తిమ్

రొడీషియాపై కామన్వెల్త్ సభ

ఆస్ట్రేలియా వ్యతిరేకత

కాన్బెరా, డిసెంబరు 28—రొడీషియా వ్యవహారాన్ని చర్చించేందుకు కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ఏర్పాటు నైజీరియా చేసిన ప్రతిపాదనను ఆస్ట్రేలియా ప్రధాని సర్ రాబర్ట్ మెంజీస్ నేడు నిరాకరించారు. ఇలాంటి సమావేశంవల్ల దాబుణ పరిణామాలు కలిగగలవని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి నైజీరియా ప్రధాని పంపిన ఆహ్వానానికి శ్రీ మెంజీస్ పై రీతిని సమాధానం పంపారు.

హెచ్చుగా చేతివస్తువుల ఎగుమతి

వాణిజ్య మండలి సిఫారసుల ఫలితం

బొంబాయి, డిసెంబర్ 28—చేతి వస్త్రములు, ముడిమాంగనీస్ ఎగుమతిని అధికం చేయడానికి వాణిజ్య మండలి నేడు తన సిఫారసులను ఖరారు చేసింది. ఆఫ్రికన్ దేశాలతో ఎగుమతి, దిగుమతి వాణిజ్యాన్ని పెంపొందించుకొనడానికి ఆఫ్రికన్ రేవులకు నౌకా పర్యటనను ప్రవేశపెట్టడానికి సంబంధించిన పథకాలకు కూడా మండలి తుది రూపాన్నిచ్చింది.

మండలి సమావేశానికి కేంద్ర వాణిజ్య శాఖామంత్రి శ్రీ మహాబాయ్ షా అధ్యక్షత వహించారు. తయారైన వస్త్రముల ఎగుమతి అభివృద్ధి పథకాలలో ఎలాంటి మార్పులను పంకల్పించలేదని సభవారికి ప్రభుత్వం తరఫున హామీ ఇవ్వబడింది. దీర్ఘకాలికమైన ఎగుమతుల్దృష్ట్యా వ్యవసాయేతర వస్తువులఉత్పత్తిని అధికం చేయడం అవసరమని మండలి పేర్కొన్నది.

పాకిస్తానీ అక్రమ ప్రవేశ విఫలయత్నం

తూర్పుపాక్ సరిహద్దుల్లో

కలకత్తా, డిసెంబరు 28—పాకిస్తాన్ పాయుధ పోలీస్ దళాల సహాయంతో పాక్ పౌరులు పాకిస్తాన్ గ్రామవాసులు తూర్పు పాక్ పరిధిలోని గోవిందపుర ప్రాంతంలోనికి చొరబడాలని ప్రయత్నం చేశారు. కాని భారత గస్తీ పోలీసుదళాలు వారి ఆటలు సాగనివ్వలేదు.

ప్రజలను కలవర పెడుతున్న జోస్యాలు

ఇంఫాల్, డిసెంబరు 28—భారత్—పాకిస్తాన్ సంబంధాలపై జ్యోతిష్కుల జోస్యం వల్ల అవమానమైన పూహాగానాలు ఒలగుతున్నాయని, ఉత్తర ప్రదేశ్ సమాచార శాఖ పేర్కొన్నది. ఇలాంటి జోస్యాలు ప్రజలలో కలవరానికి కారణమవుతున్నందువల్ల వాటిని ప్రచురించవలదని సత్రికల వారిని సమాచార శాఖ కోరింది.

పాటిక్ ఆలూక్యమెనిక్ కౌన్సిల్‌కు భారత ప్రతినిధివర్గం నాయకుడు మహారాజా యాదవేంద్రసింగ్ పాక్ పాల్‌ను సందర్శించినప్పటి చిత్రం.

రాష్ట్రాలు, కేంద్రం మధ్య సహకార సంబంధాలు

పరిశీలనకు రాజకీయ శాస్త్రవేత్తలు శ్రద్ధవహించాలని నిజలింగప్ప సూచన

మైసూర్, డిశంబర్ 29:

రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య సహకార సంబంధాలను గురించి పరిశీలనకు తగు శ్రద్ధ వహించవలసిందని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ రాజకీయ శాస్త్ర అధ్యాపకులను కోరారు.

27 వ అఖిల భారత రాజకీయ శాస్త్ర మహాసభకు శ్రీ నిజలింగప్ప ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రాల స్వతంత్రప్రతిపత్తిలో కొంత కోత వున్నప్పటికీ భారతదేశం సహకార సమన్వితమైన ఫెడరల్ వ్యవస్థగా అభివృద్ధి చెందిందని అన్నారు. స్వతంత్ర ప్రతిపత్తి తగ్గింపు బలవంతంగా జరిగినది కాదు, పరస్పర సంప్రతింపులు సహకారంతో అదిజరిగిందని శ్రీనిజలింగప్ప అన్నారు.

ప్రజాసామ్య సామ్యవాదం, రాష్ట్ర రాజకీయాలు, ప్రాంతీయ తత్వం, అంతర్జాతీయ సంబంధాలుగురించి ఈ మహా సభ చర్చిస్తుంది.

భారతదేశంలో రాజకీయ జీవనాన్ని మెరుగు పరచేందుకు ఈ అంశాలకు అధిక ప్రాధాన్యం వుందని శ్రీ నిజలింగప్ప చెప్పారు. శ్రీ నిజలింగప్ప ఇలా అన్నారు. "మన పరిస్థితియాలలో మార్పులు గనిరాడానికి ప్రజాస్వామ్యం ఉత్తమ సాధనం. మన మహాజాలో వున్న కులం తదితర అమానవతలను ప్రజాస్వామ్య విధానం మాత్రమే పరిష్కరించగలదు. ఇలు వంటి అంశాలపై విశ్వయానికి రావడానికి ముందు రాజకీయకోవిదులు ఆయా రంగాలను గురించి పరిశీలన జరపాలి. పాశ్చాత్య రచయితల వున్నతాలపై ఆధారపడక, వోటర్లపై వాస్తవంగా ఏ ప్రభావం పడుతున్నదో రాజకీయ కోవిదులు ప్రత్యక్షంగా తెలుసుకోవాలి.

'పాశ్చాత్య రచయితలు మనలను ఆఫ్రికా గిరిజనుల వర్గంలోనే చేరుస్తారు. పాశ్చాత్యులకానివారినందరిని ఒక గాట కట్టే వైఖరిని ఆ రచయితలు అవలంబిస్తున్నారు." అని శ్రీ నిజలింగప్ప వివరించారు.

భారత రాజకీయ శాస్త్ర సంఘం అధ్యక్షుడు డాక్టరు దేశపాండే అధ్యక్షోపన్యాసమిస్తూ ప్రజాస్వామ్య మెరుగ్గా కొనసాగుతున్న ప్రధాన రాజకీయ సమస్యలపై ఇష్టాగోష్ఠి చర్చ ప్రాధాన్యం గురించి ఎక్కువగా చెప్పనవసరం లేదన్నారు. ఆధునిక ప్రపంచంలో సంభవిస్తున్న పరిణామాల దృష్ట్యా, స్వేచ్ఛ సమానత్వ మాత్రాల వ్యాప్తివల్ల, విదేశ విధానం కొద్ది మంది వ్యక్తులు నిర్దేశించ జాలరని డాక్టర్ దేశపాండే పేర్కొన్నారు. అన్ని అంశాలను సక్రమంగా అవగాహన చేసుకొని విజ్ఞత గల విధానం అవలంబించబడేందుకు విదేశ విధానం వంటి సమస్యలపై చర్చలు జరప వలసిన బాధ్యత రాజకీయ శాస్త్ర విద్యార్థులపై వుందని డాక్టర్ దేశపాండే అన్నారు.

మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశానికి దేశం అన్ని ప్రాంతాల నుంచి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

—:o:—

భారత గణాంక సంస్థ వ్యవహారాల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 28—కలకత్తాలోని భారత గణాంక సంస్థ కార్యకలాపాలను గురించి పరిశీలన జరిపి అభివృద్ధికర సూచనలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ హోమ్ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నాయకత్వాన ఒక సంఘాన్ని యేర్పాటు చేయనున్నట్లు తెలుస్తుంది.

ఈ సంఘానికి అధ్యక్షులుగా వుండవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కోరగా శ్రీ జగ్‌జీవన్‌రామ్ అంగీకారం తెలిపారు.

సామ్యవాద లక్ష్యాలకు విరుద్ధమైన విధానాలు

కేంద్ర ప్రభుత్వంపై శ్రీ కె. డి. మాలవీయ నిశిత విమర్శ

గురుదాస్‌పూర్, డిసెంబర్ 28: సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యం నుంచి కేంద్ర ప్రభుత్వం దారి తప్పిందని మాజీ కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవీయా నిన్న నిశితంగా విమర్శించారు.

"పన్నుల రూపేణా అధిక సంపద కూడబెట్టి ప్రయోజనం లేదు. దేశ భద్రతకు అడుపు చేయ గలుగుతున్న కొద్దిమంది పారిశ్రామిక వేత్తలకే అది పన్నీ చక్కుతుంది" అని కూడా ఆయన ఈక్కడ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలియ జేశారు.

నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను ప్రస్తావించి, ఈ పరిస్థితిని చక్కబరచడానికి బ్యాంకులను జాతీయం చేయడం ఒక్కటే మార్గమని శ్రీ మాలవీయా అన్నారు.

జైపూర్ కాంగ్రెస్ సమావేశపు కాంగ్రెస్ కార్యకర్తలు పరిపాటి పద్ధతిలో మారి ప్రతిపక్షంగా ఉండే సామాజిక వ్యవస్థను ఏర్పాటు చేయవలసిందిగా కోరాలని ఆయన మాట్లాడారు.

కేంద్ర ఆహార శాఖను నిర్మూలిస్తూ "ఇక్కడ దేశాన్ని నింపివేయగల ధాన్యాలు మిగిలి వున్నవని ప్రభుత్వం ఏర్పాటు చేయడమేమిటి" అని శ్రీ మాలవీయా అన్నారు.

ప్రైవేట్ వ్యవసాయం పంపిణీ ఏర్పాటు చేయడానికి బిల్లు కంపెనీకి పెయ్యి పనగల ధానిని ప్రత్యేకించిందుకు ఎంబార్గో ప్రభుత్వాన్ని ఆయన తుయ్యబట్టారు. ఇందుకు వ్యతిరేకంగా పార్లమెంటు ప్రాంగణ మవుతే తాను కూడా ఆ నిత్యాగ్రహంలో పాల్గొంటానని చెప్పారు.

సోషలిజం పట్ల కాంగ్రెస్ వైఖరి

ప్రజాసోషలిస్టు పార్టీ విమర్శ

బొంబాయి, డిసెంబరు 27—సోషలిజానికి కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేస్తున్నదని ప్రజా సోషలిస్టు పార్టీ నేడు ఆరోపించింది.

నే డిక్కడ ప్రారంభమైన ప్రజాసోషలిస్టు పార్టీ 8 వ వార్షిక మహాసభలో దేశంలో ఆర్థిక పరిస్థితిపై ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ, నెహ్రూ ప్రభుత్వంపరి శాస్త్రి ప్రభుత్వం కూడా దేశానికి ప్రయోజనకరమైన కృషి ఏమీ చేయడం లేదని, పైగా దేశాన్ని సమాజవాదానికి తీసుకువెళ్లలేనివుల్కి మాత్రానికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.

సిమెంట్ ఎరువులపై కంట్రోలు తొలగింపు ఉత్పత్తిని ప్రైవేట్ రంగానికి అప్పగించడం వ్యవసాయ రంగంలో జాయింట్ స్టాక్ కంపెనీలు ప్రవేశపెట్టడంవంటి ప్రభుత్వ విధానాలు భవిష్యత్తు పరిణామాలను మారిస్తున్నాయని ఆ తీర్మానం పేర్కొన్నది.

అధ్యక్షత పరిస్థితి పేరుతో ఆర్థిక వ్యవస్థపై పెట్టబడిదారులు అజమాయిషీ పెరగడంపై విరోధిచవలసిందిగా ప్రజా సోషలిస్టు పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

అధ్యక్ష పంథం అధ్యక్షుడు శ్రీ వాడేపాయ్ (మం. ప్ర.) తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా అదుపుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనదని, దేశంలో అరాజకాన్ని పుష్టిలించిందని విమర్శించారు. అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థలో ధరలు పెరగడం అప్పుడప్పుడు అరే పాడు పోరాటపని శ్రీ వాడేపాయ్ అన్నారు. భారత దేశంలో పన్నులు అధికంగా వున్నాయని, అయితే వసూళ్లు మాత్రం మందంగా వున్నాయని ఆయన అన్నారు. మూడు సంవత్సర ప్రణాళికలలోపు లక్ష్యాలు పాటించలేకపోవడం ఆ తీర్మానం పేర్కొన్నది.

పన్నుల వసూళ్లు, వర్గ విభజనలు, సుస్థిరత్వం వెలికి తీయడం మొదలైన వాటిలో ప్రభుత్వం తీసుకునే చర్యలు కట్టుదిట్టంగా, లేదని, ఈవంటివన్నీలో ప్రభుత్వవిధానాలు, శాసనాలు హాస్యాస్పదంగావున్నాయని పేర్కొన్నారు.

పాకిస్తాన్‌లో భారతీయ నిర్బంధితుల హింస

విడుదలై తిరిగి వచ్చినవారి వెల్లడి

ఫిరోజ్‌పూర్, డిసెంబర్ 29: పాకిస్తాన్‌లో తాము నిర్బంధంలో ఉన్న కాలంలో చిత్రహింసలకు గురి అయినట్లు విడుదలై వచ్చినవారు తమ ప్రాంతాలకు తిరిగివచ్చిన భారతీయులు తెలిపారు.

పైనిక సమాచారం తెలుపవలసిందిగా తమను పాకిస్తానీలు హింసించారని వారు తెలిపారు.

సెప్టెంబరు 6 వ తేదీనాడు పాకిస్తానీ సైన్యాలు తమ గ్రామాన్నిచుట్టుముట్టి ప్రజలనుంచి పశులను రొక్కాన్ని పూర్తిగా దోచుకొన్నారు. ఝుంగార్ గ్రామంలోని మొత్తం 71 మందిని గ్రామంలోనే నిర్బంధంలో ఉంచారు. పనిమీదలోని క్రిస్టి అనే గ్రామంలోని ప్రజలను పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయి రహస్య సమాచారం తెలుపవలసిందిగా వారిహింసలకు గురిచేశారు. కాని భారతీయులెవరూ అట్టి హింసలకు జడిసి సమాచారం తెలుపలేదు.

పాల్‌గార్డ్ దళానికి చెందిన సుర్జా రామ్‌సు సైనికుడని భ్రమపడి పాకిస్తానీలు చిత్రహింసలకు గురిచేశారు. అదేవిధంగా ఒక చెవిటి, మూగవాడిని భారత గూఢచారి అనుకొని పాకిస్తానీలు బాధించారు.

పాకిస్తాన్‌లో పారిపోయిన భారత్ గ్రామీణులను తరలించి నిర్బంధంలో ఉంచారు. అభ్యర్థులు కాపలా ఏర్పాటు చేశారు. ఒక సదుపాయాన్ని మరొక చోటుకు తరలించే చోటులో వారికి కర్ర గంత్‌లు కట్టారు.

—:o:—

తాష్కెంట్ సభ లక్ష్యం: సోవియట్ అధికారి వివరణ

కరాచీ, డిసెంబరు 28: ఆసియాలోని రెండు పొరుగు దేశాలైన భారత్—పాకిస్తాన్‌ల మధ్య వివాదాల శాంతియుత పరిష్కారానికి అనువైన వాతావరణం కల్పించే నిమిత్తం తాష్కెంట్ సమావేశాన్ని సోవియట్ వారుకులు ఏర్పాటు చేశారని పత్రికా పాకిస్తాన్‌లో ప్రముఖ పర్యటిస్తున్న సీనియర్ సోవియట్ అధికారి శ్రీ వాడిమ్ జానిలోవ్ నిన్న ముల్తాన్‌లో చెప్పారని ఎ. పి. పి. నేడు తెలియ జేసింది.

భారత్ ఉపఖండంలో శాంతి నెలకొనడం భారత, పాకిస్తాన్‌లు రెండింటికీ కూడ అవసరమని ఆయన పేర్కొన్నారు,

వినియోగదార్ల సహకార సంఘాల భవిష్యత్తు

సభ్యుల సంఖ్యపైన, ధర్మ నిరతిపైన ఆధారపడి వుందని నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 29: కేంద్రప్రభుత్వం క్రింద ప్రారంభించే వినియోగదార్ల సహకార స్టోర్సుల భవిష్యత్తు, సంఘాల సభ్యత్వ పెంపుదల పరిమితిపైన, స్టోర్సులపట్ల వారి ధర్మనిరతి మీద ఆధారపడివుందని, వినియోగదార్ల సహకార సంఘాలపై తయారయిన తాత్కాలిక నివేదిక తెలియజేస్తున్నది.

ప్రస్తుతం స్టోర్సులు పని చేస్తున్న పద్ధతిని మెరుగు పర్చేందుకు అవకాశం ఉండగా, స్టోర్సుల పట్ల సభ్యులు పూర్తి విశ్వాసంతో పని చేయటం లేదని నివేదికలో పేర్కొన్నారు.

ప్రణాళికాసంఘపు కార్యక్రమ అంచనాల సంస్థ ఈ నివేదికను జారీ చేసింది.

1964 లో సహకార స్టోర్సుల నిర్వహణ 1963 లో కన్నా మెరుగుగావున్నదని, స్టోర్సుల పై పరిశీలనలో తేలింది. సభ్యత్వం, పెట్టుబడి, వ్యాపారం చెప్పుకోదగ్గంతగా పెరిగినా షేర్ధనం కోసం, ఋణాలకోసం స్టోర్సులింకా ప్రభుత్వంపైనే ఆధారపడి ఉంటున్నాయి.

1964 స్టోర్సుల నిర్వహణవిధి, వ్యాపారము చెప్పుకోదగ్గంతగా పెరిగాయి. కాని స్టోర్సులలో ఎక్కువ భాగం, నిర్వహణకు తగినంత ఆర్థిక స్తోమతులేక, స్టోర్సులకు తగినంత ప్రదేశము లేక బాధపడుతున్నాయి. తత్ఫలితంగా స్టోర్సులు విభిన్న మార్గాలలో వ్యాపారం సాగించే వీలు లేక పోతున్నది.

ఫెడరల్, యూనిటరీ, మిక్స్డ్ రకాల స్టోర్సులపై జరిగిన ఈ పరిశీలనలో, ఏ ఒక్కదాన్ని గురించి ఖచ్చితమైన అనుకూల విషయాలు బయల్పడలేదని నివేదిక పేర్కొన్నది.

1964వ సంవత్సరం మధ్య భాగంలో పగంస్టోర్సులకు,సంవత్సరాంతానికి 2% స్టోర్సులకు వాటి షేర్ల ధనంలో 70 శాతం ప్రభుత్వమే యిచ్చినదని నివేదికలో వెల్లడించారు. ఇందుకు అత్యంత ప్రధానమైన కారణం నిర్వహణ విధి చాలినంతగా లేకపోవటమే. 1963 జూలై నుంచి 1964 జూన్ వరకు 25 టోకు స్టోర్సులు (మద్రాసు మినహా) నెలవారి 2.13 లక్షల రూపాయల విలువైన సరుకులు కొనుగోలు చేశాయి.

అదే కాలంలో ప్రధాన స్టోర్సులు, బ్రాంచీలు సగటున నెలకు 13,600 రూపాయల వస్తువులను అమ్మాయి. సంవత్సరానికి సగటు వ్యాపారం 1.6 లక్షలు వుంది.

వస్త్రములు, సుగంధ ద్రవ్యాలు మినహా మిగతా ప్రధాన వస్తువులన్నింటిపైన నిక్కువ భాగం స్టోర్సులు రెండు శాతంకన్నా తక్కువ లాభం తీసుకున్నాయి. బియ్యం, గోధుమలు, అశ్రితి వనస్పతి, బట్టల నబ్బుల వంటి వాటి అమ్మకపు ధరలు కూడా మార్కెట్టులోని ధరలకన్నా ఎక్కువ లేకపోవటమే కాక, చెప్పుకోదగ్గంత తక్కువగా వున్నాయి కూడా.

నేషనల్ ట్రాన్సిస్టర్

జపానులో తయారైన ఇజుర్రేడియో. పెద్ద రేడియోలాగనలుకుమ. ట్రాన్సిస్టర్లు, కాడ్‌స్పీకర్లు, అన్నిభాగాలుగ్యారంటీ. జపాన్ తయారీ.

మీ ఇష్టప్రకారంఎక్కువ డైనా సంగీతపు వాల్వులు వగైరా వినండి. ప్రపంచంలోని ప్రతి స్టేషనుస్థానికంగావినవచ్చు గ్యారంటీ. మీటానికి సిద్ధంగా వుండబడుము. టార్చిసెల్స్‌తో పనిచేయును. అరువై నిడి, అండపైనిడి. 3 సం. గ్యారంటీ. టింక్స్ నెం. TR 45. వెల: రు. 68. వి.పి.పి. చార్జీలు రు. 6/- లెదర్ కేసు రు. 7/-.

ATLAS LIT. Co. (APT-68)
P.O. Box 1329, DELHI-6.

ఇవి చదివేరా?

విద్యాదర్శిని:- మీపిల్లల బాగుకి వలిసినవి కొన్నివందల ఉపయోగవిద్యా వివరాలు రూ.3-50
చేతిపనులు:- ధనసంపాదనకు సులభమార్గాలు రూ.3-50
మంత్రశక్తి:- మీకోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రాలు
వాటి గొప్ప రహస్యాలు, సాధన మార్గాలు. రూ.3-50
జీవిత రహస్యాలు:- మీదాంపత్య సుఖానికి వేరుపడే తెలుసుకోదగ్గ అనేక కామ సూత్రాలు రూ.3-50
యువతి-స్త్రీలను గురించి తెలుసుకోదగ్గ అనేక మరచి కుతూహల విషయాలు రూ. 3-50.
సంతానము:- అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నమీన సులభమార్గాలు. రూ.3-50
పోస్టుఖర్చులుచిత్రం, దేశసేవ ప్రచురణలు, పేలూరు ఆంధ్రకు వ్రాస్తే వి.పి.పోస్టుద్వారా పంపబడును.



రు. 27,000-లు హైర్ పర్చేస్ ఫైనాన్స్‌తో* నమ్మకమై ఫార్గో కొనండి 29 సులభ మాసవారీ వాయిదాలలో దానిని చెల్లించండి

త్వరితత్వరగా లబ్యాదాలు చేయడానికి ఫార్గో ఆదర్శమైనది. వీటిని ఎక్కువగా కొనిమితిర ప్రదేశాలలో ఉపయోగించుకోడానికి ఆనువుగా ఇది వలదమైన ధరకు అదిస్తుంది.

ఫార్గో నమ్మకమైన దనడానికి 6 కారణాలు: దిట్టమైన ధాసిన చక్రములు, రోడ్డు మరియు లోడ్ పాకులను తట్టుకొని మంచిపే లోడు నవ్వడానికి లాకింగ్ స్టాండర్డ్ టిపికెట్ ఆక్సిలాలు. మూడు రకాల ఇంజనులు. వివిధ రకాల ఆపరేషను పరిస్థితులలో సున్నితమైనదానికి పైపు స్టీరు (ఫ్రాన్స్‌మిషన్. 330 mm (13") సింగిల్ డ్రై ప్లేటు రకపు క్లచ్‌డిస్కు. పెద్దపెద్ద టాయ్యలను తట్టుకోడానికి ప్రత్యేకమగా విధానింపబడినది. మెరుగు షాకర్ ప్రూవింగ్ మీద పరిణామైన విడుపుదరు.

ప్రిమియర్ ఆటోమోబైల్స్ లిమిటెడ్ బొంబాయి వారి ఉత్పాదన

క్రొత్త ఫార్గో కొనడానికి రూ 27,000 ఆ బిల్లులకు మరియు రూ 37,000 ఆ బిల్లులకు మంచరకమ్ ఫైనాన్స్ మీకు పెట్టుబడి పెడతారు. ప్రతి మాసము ఈ ఫార్గోమీద వచ్చే లాభంనుండి పై సొమ్మును 29 సులభమాసవారీ వాయిదాలలో చెల్లించండి. ఇన్‌వాయిసింగ్ శ్రేణిలాభాలు 60 లోపల తరువాత మొదటి చెల్లింపు మీకు ప్రారంభించవచ్చు.

TVS

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మదురై • తిరువిరవల్లి • తిరునల్వేలి • పుదుకోట్టై • సేలం • కోయంబత్తూరు తిరువేంద్రం

పంపిణీదారు: పి. యస్. కృష్ణ అయ్యర్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బ్రదర్స్. పిపి ఆటోమోబైల్స్ లిమిటెడ్, క్యారికల్. ది క్విలన్ ఆటోమోబైల్స్, క్విలన్. మనోరంజన్ గంగూలీ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పాండిచ్చేరి. సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు • బెంగళూరు • సికింద్రాబాద్ పంపిణీదారు: గారపాటి గ్యారేజి, విజయవాడ. [illegible] సిండికేట్, రాజమండ్రి మరియు విశాఖపట్టణము. ది యస్ ఆటోమోబైల్స్, నెల్లూరు. ది మోటార్ పేర్స్ కో. అనంతపూరు & కర్నూలు. టి యస్ రమణారెడ్డి, కడప. [illegible] పి. వి. పాయ్ & కో మంగళూరు & పెరక్కుర్.

ంటల పంచాంగం

శ్రీ విశ్వావసువామ సం. పౌషమాసం శు॥ సప్తమి
ం5 వం. డిశంబరు 30 గురువారం
॥ నక్షత్రము: సా. 6—12; ఉ. భా.
, వర్జ్యం: సా. 5—9 మొదలు
54 వరకు.
1965 సం. డిశంబరు 31 శుక్రవారం
॥ అష్టమి: రా. 8—1 ఉ: 8—58 వర్జ్యం: రా. 9—51 నుండి 11—34 వరకు.

ఆంధ్రపత్రిక

ంయిలేయని యొనరించిన
ంవర యుత్రియము తన మనంబునకను దా
కొనులకు వని పేయుకునికి
రాయణము వరము ధర్మవతములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసువామ సం. పౌషమాసం శు॥ సప్తమి
గురువారం

అమెరికా నుంచి ఆహార ధాన్యాలు

—:o:—

ఇప్పటికి ఎప్పుడో 14 15 సంవత్సరాల క్రింద భారత దేశానికి అమెరికా ఆహార ధాన్యాల సరఫరా మొదలు పెట్టింది. మొదటిసారి యీ సహాయం 1951 లో జరిగింది. అప్పుడు అమెరికా భారత్‌కు 20 లక్షల టన్నుల గోధుమలను సరఫరా చేసింది. నగదు రూపేణా ఈ సహాయం మొత్తం 90 కోట్ల 0 లక్షల రూపాయలు.

ఆ తర్వాత నుంచీ ఇప్పటికీ అమెరికా భారత్‌కు ఆహార ధాన్యాలు సమకూర్చుతూనే వుంది. అయితే ఈ సహాయం ఇప్పుడు పి. ఎల్ 480 క్రింద కొనసాగుతున్నది. ఇందులో ఒక సౌలభ్యం వుంది గోధుమలు, బియ్యం, పత్తి, నూనెలు, పాలపిండి, ఇంకా ఇతరమైన ద్రవ్యాలు ఈ ఎల్ 480 క్రింద సమకూర్చబడుతున్నాయి. ఈ సరకులకు అయిన డాలర్లలో ధర చెల్లించవలసిన అవసరం లేదు. రూపాయలు ఇవ్వవచ్చు. ఆ రూపాయలను కూడా అమెరికా తన అవసరాలకు ఇక్కడి భారతదేశంలో పూర్తిగా వాడుకోదు. అంతా వాడుకొని మిగతా దాన్ని, ఇప్పటి మన దేశంలో వ్యవసాయం అభివృద్ధికి, ఇంకా ఇతరమైన అభివృద్ధి ప్రాజెక్టులకు వినియోగం చేసుకోనిస్తున్నది. అంతేగాక ఈ సహాయంలో కొంతభాగం విరాళం. అంటే ఆ భాగానికి డబ్బు చెల్లించవలసిన అవసరం లేదు. ఇట్లా ఈ సహాయం లో 87½ శాతం వరకు భారత దేశంలోని అభివృద్ధి పనులకు ఖర్చు అవుతున్నది

ఈ సహాయం అంతా ఒక ఎత్తు: ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం వెళ్ళి సాధించుకు వచ్చిన ఆహార ధాన్యాల సహాయం సంగతి ఇంకో ఎత్తు ఎందుచేతనంటే ఇంతవరకు భారత దేశానికి యీ పి ఎల్ 480 క్రింద సహాయం, అదట్టంలోని మొదటి "టైటిలు" క్రింద జరుగుతున్నది

ఇప్పుడు ఈ దట్టంలోని రెండవ "టైటిలు" క్రింద యీ సహాయాన్ని సమకూర్చే విషయంలో అమెరికా సానుభూతిని చూపుతున్నది. ఇటువంటి సహాయాన్ని అత్యవసర పరిస్థితి అంటూ ఏర్పడినప్పుడే, అనగా ఒకానొక దేశంలో క్షామ పరిస్థితి అంటూ ఏర్పడినదన్న అభిప్రాయం కల్గినప్పుడే అమెరికా చేస్తుంది. ఈ రకమైన సహాయాన్ని చేయడానికి ఆధారం అమెరికా అధ్యక్షుడికి అధికారం ఇస్తున్నది. ఇటువంటి సహాయం పూర్వం కూడా అమెరికా భారత దేశానికి చేసి వున్నది. ఆ సహాయం మొత్తం 75 కోట్ల రూపాయలు. ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రయత్నం ఫలితంగా అమెరికా భారత్‌కు యీ విధమైన సహాయాన్ని చేయడానికి దాదాపు సిద్ధం అవుతున్నది.

"టైటిలు" రెండు క్రింద యీ సహాయం జరిగేప్పుడు ఇతరత్రా లభించని కొన్ని సౌకర్యాలు లభిస్తాయి వానిలో ముఖ్యమైంది సరుకును రవాణా చేయడానికి అయ్యే "షిప్ కేవు"ను అమెరికాయే చెల్లిస్తుంది. ఇది ఇక్కడ విశేషం.

అంతేగాక అమెరికా భారత దేశం అవసరాలపట్ల ఎంతో సానుభూతితో వున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే పేర్కొన్నారు 1966లో ఆహార విషయంకంగా ఎటువంటి కొరత ఏర్పడినా తీర్చడానికి అమెరికా సిద్ధంగా వున్నట్లు ఆయన సూచించారు. ఇప్పుడు అమెరికా ప్రదర్శిస్తున్న యీ వైఖరి కన్నీ, అమెరికా వైఖరి ఏకరీతిగా వుంటున్నదని మన దేశంలో కొనసాగిన విమర్శలకున్నూ ఎక్కడా లంగరు అందడం లేదు. ఇప్పుడు మనపట్ల అమెరికా చూపుతున్న ఆదరణ, పూర్వం లేదనడానికీకూడా ఆస్కారం కన్పించదు. ఏవో షరతులు పెట్టిగాని అమెరికా సహాయం చేయదని పెంచుకున్న అనుమానంతో మనం చేసిన విమర్శలను అమెరికా నిజంగా మనస్సుకు పట్టించుకునే గనుక వుంటే అట్లయితే, పరిస్థితి ఎట్లా వుండేదో ఊహించడం కష్టం కాదు. కాని అమెరికా పరిపక్వమైన ప్రజాస్వామ్యంగనుకి, విమర్శల సంగతి తేలిసిందిగనుకి, పట్టించుకోలేదు; సహాయం చేస్తున్నది.

పైగా యీ జరిగే సహాయం పి ఎల్. 480 క్రిందనే ఎప్పుడూ జరుగుతున్నదన్నీ, యిప్పుడూ జరుగబోతున్నదన్నీ గనుక, ఇక్కడి పరిస్థితుల ప్రమేయం అంటూ లేనే లేదు. ఎందుచేత నంటే, ఆ పి ఎల్. 480 స్పష్టంగా, అందరికీ అర్థం అయ్యే విధంగా వుంది. ఆ దట్టంలో చెప్పిన విషయాలు తప్ప వేరే షరతుల సంగతే ఇక్కడి లేదు.

ఇప్పుడు భారత దేశం ఆహార విషయంకంగా అతి గడ్డు ఏర్పడి పరిస్థితిలో వున్నప్పుడు అమెరికా యీ సహాయాన్ని చేస్తున్నది. ముందుకూడా చేస్తుంది చేస్తుందనే శ్రీ సుబ్రహ్మణ్యంగారు చెబుతున్నారు. ఇదంతా విషయం దీనిని సాధించినందుకు శ్రీ సుబ్రహ్మణ్యంగారిని, భారత దేశం అవసరాలను గుర్తించి యీ సహాయాన్ని పి ఎల్. 480 లోని రెండవ "టైటిలు" క్రింద సమకూర్చడానికి ఆలోచన చేస్తున్నందుకు అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌గారిని అభినందించక తప్పదు.

మామూలుగా చేస్తున్న సహాయంగాక, అదనంగా యీ సహాయాన్ని చెయ్యాలని భారత ప్రభుత్వం అమెరికాను అభ్యర్థించింది. అవసరంలోవున్న భారత దేశాన్ని అమెరికా ఆదుకుంటుందనడానికి ఎటువంటి అనుమానము అక్కర లేదు. శ్రీ సుబ్రహ్మణ్యంగారి మాటల వలన అమెరికా యీ అదనపు సహాయాన్నికూడా చేస్తుందన్న నమ్మకం కల్గుతున్నది.

అన్నిటా కృషిసాగితేనే ఆత్మప్రత్యయం సాధ్యం

భారతీయార్థిక వ్యవస్థ ఆకర్షణీయమైన నినాదాలతో సాగదలంచే, తప్పటికైనా, కఠినం వచ్చే రెండు ప్రణాళికలు అమలయ్యేసరికైనా ద్రవ్యాధారాలన్నీ సమకూర్చుకొని ఉండవలసింది. అయితే, సెప్టెంబర్ సంపుర్దిన మొదలుకొని భారతదేశం ఎదుర్కొనగల నినాదాలతో—అరువు తెచ్చుకున్న అబద్ధాలతో ఆకర్షణీయమైన నినాదాలలోనే బలపడుతుండడం గమనించదగిన విషయం.

ప్రస్తుతానికి, 'స్వశక్తిపై ఆధారపడాలి' వంటి నినాదాలు అగ్గిపెట్టాయి. వాటి స్థానంలో పెద్ద పెద్ద మాటలతో మరికొన్ని నినాదాలు వినిపిస్తున్నాయి— బహుశా, మునుపటి నినాదాన్ని సమర్థించడానికేమో! ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ లోకేష్ మెహతా ఇటీవల న్యూఢిల్లీలో వాణిజ్య పరిశ్రమల సంయుక్త సంఘంలో ప్రసంగిస్తూ, దేశాన్ని భయపెడుతున్న "కష్టాల అభాలను దాట డానికి నడుం కట్టాలని", అపీడట "దేశం సూర్యకాంతిలో వెలిగే పీటభూమిని చేరుకుంటుందని" "పరిశ్రమ నాయకులను" హెచ్చరించారు.

"రెండడుగులు ముందుకు వేయడానికి ఒకడుగు వెనక్కు తీసుకోడం అవసరం" అని కూడా ఆయన అన్నారు. భారతదేశంలో ఇటీవల అభివృద్ధిచెందిన సుందర నినాదాలిళాకు పైన పేర్కొన్న మాటలు కొత్తగా చేర్చే దేమీలేదు. "రెండడుగులు ముందుకు వేయడానికి ఒక్క అడుగు వెనక్కు వేయడం అవసరం" అనే మాటలను 60 సంవత్సరాల క్రితం లెనిన్ మరొక సందర్భంలో అన్నాడు. ఆయన ఈ మాటలు మరొక రాజకీయ నినాదాభిలాషి నుంచి సంగ్రహించుకున్నదే.

ఈవిధంగా వ్యవసాయోత్పత్తులలో మనం స్వశక్తిపై ఆధారపడాలి."ఆత్మప్రత్యయం"అనేది స్వేచ్ఛాసహకరమైన నినాదం, క్రమంగా "ఆహార ధాన్యాల దిగుమతులేనేదే దేశం మనజాలదు" అని స్థిరంగా చెప్పే మాటలకు దారిచ్చి మరుగయిపోతున్నది. పాకిస్తాన్‌తో సంఘర్షణ సమయంలోను, తర్వాతను, ప్రభుత్వాధినేతలు ఏమి చెప్పివారంటే "పస్తున్నా పడుతాము గాని, పరాయివాళ్లను తిరిగికోసం అడుక్కుంటూమా ?" అని. ఇప్పుడు ఆ మాటలు కేవలం మూర్కపు మాటలని వారే అంటున్నారు. మొదట ఈ మూర్కం ఎందుకు అవసరమన్నారో ఎవరూ వివరించేవారు లేరు. ఆహారపదార్థాల రేషనింగ్ అవసరమన్న విషయము నిరుడు డిసెంబరు వెలువే గుర్తించిన సంగతి.

అంటే నేడు పరిపాలనలో గల జాడ్యాన్ని, ముసుగుకొడుతున్నాని కప్పిపుచ్చుకోడానికి వర్షాలు పడలేదు., అనావృష్టి ఏర్పడింది. అని మరొక కారణం చూపుతున్నారు. అయినా, ఆహార ధాన్యాలు పెద్ద ఎత్తున దిగుమతి కాగలవనే ఆశ ఉండడంవల్ల ఇంతవరకు ఆహార విషయంలో చెప్పుకోదగిన ఏర్పాటేమీ జరుగలేదు.

పరిశ్రమరంగంలో ఈ పరిస్థితే ఏర్పడింది. ముందు స్పష్టంగా జరిగినవని చెప్పిన ఆలోచనలు త్రోసిరాజవుతున్నాయి. పెక్కు పరిశ్రమలలో నూటికి 30 మొదలు 65 వంతుల వరకు ఉత్పత్తి జరిగే అవకాశం లేదని తెలిసినప్పటికీ, మన పరిశ్రమలకు రక్షణ కార్యక్రమానికి తేనేపని, అభివృద్ధి ప్రణాళికలకు అయితేనేమి అవసరమైన వస్తువులను ఉత్పత్తిచేసే శక్తి పూర్తిగా ఉందని ఘంటాపథంగా వినబడే మాటలు ప్రస్తుతం మందగించాయి. పాశ్చాత్య దేశాలనుంచి సహాయం సత్వరంగా లాభపోతే భారత దేశం తన ప్రధాన విధానాలనే మానుకోవలసి ఉంటుందనే అశ్చర్యకరమైన మాటలు, ఉద్ఘాటనలు ఇప్పుడు వినబడుతున్నాయి.

విస్తృతంగా స్వయం సంపూర్ణతకు దారితీసే స్వశక్తిపై ఆధారపడడమనేది కొంత వ్యవధితో జరుగదగినదన్నది, దానికి తగినంత ముందు ప్రయత్నాలు ఏర్పాట్లు అవసరమన్నవి ఎవరూ కాదనరాని విషయాలు. "స్వశక్తిపై ఆధారపడడం" అనే మాటలు పలుకగానే, మంత్రపటసంలాగ నిమిషాలలో అంతా మారిపోతుందని ఎవరూ అనుకోలేదు.

కాని, "స్వశక్తిపై ఆధారపడాలి" అనే నినాదమిచ్చి, దేశ ప్రజలలో ఉత్సాహపూరితులకు లోనొత్తించిన నాయకులు శ్రీ నినాదాలు ఎంగెల్స్ చాటుతున్నారు, దీనికి అనుబంధమైన చర్యలు ఏమిటో, ఎలా చేయాలో వారే మొదలయిన విషయాలు స్పష్టంగా అలోచించి ఉంటారని జనం అనుకున్నారు. కాని, ఈ నినాదాల పరిణామాల విషయంలో మన నాయకులు ఎంత అస్పష్టంగా ప్రవర్తించారో అర్థమైనదా, ఆ నినాదాలు మనకున్నప్పుడు కూడా అలాగే అస్పష్టంగా, అస్తవ్యస్తంగా ఉన్నారని తర్వాత జరిగిన ఘటనల వల్ల స్పష్టపడుతుంది.

ఏమైనా, స్వశక్తిపై ఆధారపడడమనే మార్గాన్ని తీవ్రంగా అనుసరించడానికి ఇది తగిన తరుణం కాదనే నిర్ణయానికి పాలక పక్షం వచ్చినట్టు స్పష్టపడుతున్నది. వాయుకుంకు ఆర్థిక విషయాలలో సలహాలిచ్చే నిపుణులు ఇప్పుడు ప్రభుత్వంకు సమర్పించిన పలు నివేదికలలో కొత్త ఉపపత్తులు చెబుతున్నారు. దేశం స్వశక్తిపై ఆధారపడడమనేది శక్తిమంతమైన పరిస్థితిలో అనుసరించవలసిందే కాని దేశం దుర్బలంగా ఉన్నప్పుడు కాదని వారి అభిప్రాయం. అన్ని రంగాలలోను లోటు ఏర్పడిన పరిస్థితిలో ఉన్నదానిలోనే ఆత్మప్రత్యయమనే పథకాన్ని సిద్ధపరచడమనేది అవివేకమని వారు అంటున్నారు. (అహార శాఖ మంత్రి ఇది కేవలం మూర్కపు పట్టు అంటున్నారు.) ప్రణాళికను సిద్ధపరచడానికి కనీసం ఏడైనా ఉండాలికదా. సర్వతో ఊతకర్రను వదులుకోవాలి.

అందువల్ల ఆహారధాన్యాల దిగుమతులు మరికొంతకాలం వరకు కొనసాగితే మనం ఆశ్చర్యపడనక్కరలేదు. ఈలోగా1970.71కి ఆహారధాన్యాల ఉత్పత్తి 125000000 టన్నులకు హెచ్చించడానికి కూడా ప్రయత్నాలు జరుగుతుంటాయి. అంటే పరిశ్రమ రంగంలో మన దేశం సుమారు 600 కోట్ల విలువగల యంత్రాల విడిభాగాలు, ముడిసరుకులు దిగుమతి చేసుకుంటూ ఉండవలసి దిగుమతి చేసుకునే సమస్యలకు ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేసుకోడంవల్ల దిగుమతులను బాగా తగ్గించుకోడంవల్ల చమురు ప్రణాళిక అవసరం వారికు స్వశక్తిపై ఆధారపడడం సంభవిస్తుంది. 15 సంవత్సరాలుగా వ్యవసాయరంగంలోను, పరిశ్రమలోను పెట్టిన పెట్టుబడి కూడ అప్పటికి ఫలిస్తుంది.

ఈ సందర్భంలో ఒక్క సంగతి మాత్రం మరచిపోకూడదు. పచ్చి ఎన్నికల సంవత్సరంలో ప్రజలను "త్యాగాలకు సిద్ధంగా ఉండండి" అని కోరడం మాత్రం సరైన రాజకీయాలు కావడం స్పష్టంగా చెప్పబడింది కాదుగాని, మభ్యభంగా తెలుసుకోగలిగింది. త్యాగాలను గురించి చెబితే అసమర్థంగా ప్రతిపక్షాలకు ప్రభుత్వంపై ప్రయోగించడానికి మందుగుండు సామగ్రి అందజేయడం వంటిదే అవుతుంది.

ఏమైనప్పటికీ, అత్యవసరమైన వాటికి విదేశ సహాయం పొందుతూ, దేశంలో సుస్థిరమైన అభివృద్ధి విధానాన్ని అనుసరించడం నిరాటంకంగా సాగవలసియున్నది. పంచవర్ష ప్రణాళికలు ముఖ్యంగా ద్వితీయ, తృతీయ ప్రణాళికలు ప్రపంచానికి—మూల విధానం, కార్యక్రమం ఇవే.

వీటిని అమలుపరచే ఇష్టం, దృఢసంకల్పం ఉన్నవా ?—అన్నదే ప్రశ్న. విదేశాలనుంచి సహాయం తప్పనిసరిగా లభిస్తుందనే ధైర్యం ఏర్పడేదేశకు ఓశంలోని ప్రయత్నాలన్నీ మందగించిపోతాయనే భయం పలువురు వ్యక్తం చేశారు. విదేశాల సహాయం వస్తుందనే ధైర్యంతో మనం ఎంతమాత్రమూ మన ప్రయత్నాలు మానగూడదు.

ఆంగ్లంనుంచి అనువాదాలు

పూనా అధ్యాపకుని అభిప్రాయాలు

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 28—మహారాష్ట్రంలో 30 వేల పదాలతో, ఇంగ్లీషు—మహారాష్ట్ర భాషల నిఘంటువు ఒకదాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం కూర్చుటానికి పూర్తి చేస్తుంటే, పూనా విశ్వవిద్యాలయంలో పరిశోధక అధ్యాపకులు అభిప్రాయపడినట్లు ఇటీవల పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వంలో అధికార భాషా, పాలనా భాషవారు అనుమతించిన పదాలన్నీ దేశంలోని 14 భాషలలో మంచి పదాలు దొరకినప్పుడు, వాటిని వాడటం శ్రేయస్కరమని అందరు తెలిపారు. ఇంగ్లీషునుంచి అనువదించేప్పుడు, సంస్కృత పదం వాడలా, లేక, పలుకుబడిని గురించడం ఏదయినా వాడలా అన్న విషయంలో నిపుణుల మధ్యలో ఇన్నాళ్ళిక్రితం వాదాలు ఉన్నవనీ ఏది ఉత్తమమయితే, ఆ పదాన్ని యివ్వడంకోసం పంచదనీ, మంచి యే భాషలో వున్నా గ్రహించవీ అయన తెలిపారు.

—:o:—

మూడు బిల్లులకు గవర్నర్ ఆమోదం

('ఆంధ్రపత్రిక' విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 28 : రాష్ట్ర శాసనసభ ఆమోదించిన మూడు బిల్లులకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ తన ఆమోదాన్ని తెలిపినట్లు నేడు విడుదలయిన అసాధారణగెజెట్‌లో ప్రకటించారు.

ఆ మూడు బిల్లులు యివి—1965 ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునల్) సవరణచట్టంబిల్లు, 1965 ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘాల (సవ్రికం వాయిదా) చట్టం బిల్లు, 1965 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) చట్టం బిల్లు.

** దినఫలం **

డిసెంబరు 30 గురువారం: సాయంత్రం-గం. 6—22 వరకు తిథి పంచమి. తరువాత పంచమికాదు. నక్షత్రం మంచిది. 31 శుక్రవారం తిథి పంచమికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: డిసెంబరు 30 గురువారం — సాయంత్రం-గం. 6—22 వరకు తిథి పంచమి. తరువాత పంచమికాదు. నక్షత్రం సమాన్యం. (వృత్త యోగం మంచిది). 31 శుక్రవారం తిథి పంచమికాదు. ఉదయం గం. 8—58 వరకు నక్షత్రం సామాన్యం. (ధ్వజయోగం మంచిది.) తరువాత మంచిది. (క్రిద్ధయోగం మంచిది)

(వర్జ్యములు, దుర్ముహూర్తములు గమనించవలెను.)

జన్మదిన ఫలం:

డిసెంబరు 30—వృత్తి వ్యాపారాల్లో చాలా శ్రమమీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు వ్యాపారంలో మీతాలూకు మనుష్యులే మిమ్మల్ని మోసం చేయగల ప్రమాదం ఉంది. వృత్తిలో సాటివారితో పోటీ పెరగడంవలన తటస్థగా వాయిదా వేయవలసివస్తుంది. ఉద్యోగంలో సాటివారితో బేధాభిప్రాయాలు రావచ్చును. స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కగలరు.

30 12 1965 గురువారం

(శక సం. 1887 పౌషమాసం 9)

మేషం

వృత్తివ్యాపారాల్లో అకస్మికంగా చికాకులు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప బేధాభిప్రాయాలు రావచ్చును. అనవసరమైన వ్యయం జరుగుతుంది. భరణినక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

ఇదివరకు యేవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను లాభదాయకంగా పూర్తిచేయగలరు. వృత్తిరీత్యాచేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగావుంటుంది. రోహిణినక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మిథునం

అన్నివ్యవహారాలు అనుకూలంగానేవున్నా, మీరు యేమరుపాటుగా వ్యవహరించడం తగదు. సాటివారితో గౌరవం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరుతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

కర్కాటకం

నిన్నటికంటే యీ దినం బాగా ఉంటుంది. వృత్తివ్యాపారాల్లో అనుకూల వార్తలను వింటారు. కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలు వలించగలవు. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

సింహం

వృత్తివ్యాపారాల్లో అకస్మికంగా చికాకులు గురికాగలరు. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన ఇబ్బందులు కల్గుతాయి. కష్టపడి వృత్తిపనులు వాయిదా వేయవలసివస్తుంది. ఆరోగ్యం కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. స్వాతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య

ఆదాయంమాట యెలాగున్నా, అన్ని వ్యవహారాలు అనుకోన్నట్లుగా నెరవేరతాయి. వృత్తిరీత్యా నూతనావకాశాలు లభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఉత్తర నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

తుల

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమమీద పరిపూర్తి అవుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన ఇబ్బందులు కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. స్వాతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

భారీయెత్తున చేసే వ్యాపారాల్లో అనుకూలత లభిస్తుంది. వృత్తిలో సాటివారితో పోటీ తగ్గడంవలన మానసికంగా విశ్రాంతి లభిస్తుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అనూరాధానక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

ధనుస్సు

సామాన్యమైన వ్యవహారాలు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసివస్తుంది. ఎవరితోను వాదప్రతివాదాలకు దిగడం మంచిది కాదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిష్టాంతం సంభవం అధికం కాగలదు. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సోదరులతోకూడిన వ్యవహారాలు కూడా రాణించగలవు ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి ఉత్తరాషాఢానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

కుంభం

కొంతమంది మిత్రుల వ్యవహారాలు కూడా చూడవలసిన అవసరం యేర్పడుతుంది ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి నాంఘిక వ్యవహారాల్లో ప్రముఖప్రశ్రమ నిర్వహించగలరు. పూర్వాభాద్రానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది

మీనం

మీకు అందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు నూతన విషయాలను తెలుసుకొంటారు ఉత్తరాభాద్రానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం

— మహేష్

శాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయాభివృద్ధి

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : పంటల పండించడంలో పాతపద్ధతులను విడనాడి పరిశోధనద్వారా కనుగొనబడే కొత్తపద్ధతులను అవలంబించవలసిన అవసరత ఎంతకలదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

వ్యవసాయరంగంలో విప్లవాన్ని సాధించడానికి ప్రబల జీవప్రమాణం మెరుగుపడడం, అందుచేత పంటలను పండించడంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని ఆయన సూచించారు.

ఇక్కడి భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థలో శ్రీ సుబ్రహ్మణ్యం స్థానిక విద్యార్థులు, పరిశోధకులతో మాట్లాడుతూ, పరిశోధన గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుని, ఆ సమాచారాన్ని రైతులకు అందజేయాలన్నారు.

1969 నాటికి మూడుకోట్ల ఎకరాలకు నీటిసౌకర్యాలను కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు.

—:o:—

శాస్త్రికి సుబ్రహ్మణ్యం అమెరికాయాత్రపై వివరాల సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబరు 28—ఇటీవల తమ అమెరికా పర్యటన పూర్తి చేసుకుని వచ్చిన వ్యవసాయ, ఆహార శాఖల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఆ వివరాలను ప్రధాని శ్రీ శాస్త్రికి నేడు నివేదించారు.

రిజర్వు బ్యాంకు షరతులు ఆచరణ సాధ్యంగా లేవు

సహకారశాఖా మంత్రి శ్రీ రామస్వామి విమర్శ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, డిశంబరు 28: రిజర్వుబ్యాంకు షరతులు సహకారోద్యమాభివృద్ధికి అవరోధకారిగా ఉన్నవని, ఆచరణ సాధ్యమయినవిగా ఉన్నవనీ రాష్ట్ర సహకార శాఖామాత్యులు శ్రీ తోటరామస్వామి అన్నారు.

చిత్తూరుజిల్లా సహకార పదమ్పుకు నిన్న యిక్కడ ప్రారంభోత్సవం చేసిన పందర్భంగా మాట్లాడుతూ, పేద ప్రజలకు పరోక్ష పడటంలో సహకారోద్యమంకంటే ఉత్తమ మార్గములేదని ప్రత్యామ్నాయమార్గముకూడా లేదని శ్రీ రామస్వామి అన్నారు.

సభకు అధ్యక్షతవహించిన మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు అధ్యక్షోపన్యాసమిస్తూ ఏ రంగము అభివృద్ధిఅయినా తుదకు దేశాభ్యుదయతి కూడా సహకారోద్యమం విజయవంతమవడంపైనే ఆధారపడిఉన్నదన్నారు.

సహకారోద్యమంలో కొన్ని లోపాలున్నవని వాటిని గురించి వచ్చే విమర్శలు వాటిని సరిచేసుకునేందుకు దోహదముగా ఉంటున్నవని అన్నారు. ఆయన యింకా యిలా అన్నారు: "సహకారోద్యమంలోని కొందరు నాయకులు తమ జీవితాలను సహకారోద్యమానికి అంకితముచేయాలి. పూర్తి కాలపు కార్యకర్తలు కావాలి.

దీనికిగాను ఋణము, అస్తి పాస్తులతో నిమిత్తము లేకుండా కొరుతున్నాడనే దానినిబట్టి ఋణమును మంజూరు చేసేందుకు, ఎన్నికలు న్యాయంగా జరిపేందుకు జాయింట్ రిజిస్ట్రార్ లేదా రీజియల్ రిజిస్ట్రార్‌ను నియమించేందుకు, ఎన్నికలో అక్రమాలు జరుగకుండా చూచేందుకుగాను ఒక పదార్థినేట్ జడ్జిని ట్రిబ్యునల్‌గా నియమించేందుకు వీలుగా సహకార చట్టమునకు సవరణలు తేవలచాము.

ఆంధ్రప్రదేశ్ సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. కేశవరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో 7.5 శాతము ఋణాలు మాత్రమే సహకార సంస్థలనుండి లభ్యమవుతున్నాయని, 65శాతం గ్రామీణులు యింకా పరపతిదారులపైనే ఆధారపడివున్నారని అన్నారు. రాష్ట్ర సహకార యూనియన్ కార్యదర్శి శ్రీ పల్లా వెంకటరావు సహకారోద్యమ పథకము అవిష్కరించి మాట్లాడుతూ,సహకార సంస్థలలో పనిచేసే నాయకులకు ఏదో కొండగొలుపు భృతిని నిర్ణయించాలన్నారు.

చిత్తూరు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. వెంకటకృష్ణమనాయుడు పదమ్పులకు స్వాగతము చెప్పారు. పురపాలక సంఘాధ్యక్షుడు, టవున్‌బ్యాంకు అధ్యక్షుడు అయిన శ్రీ పి. ఎస్. గురువారెడ్డి కూడా పదమ్పులకు స్వాగతం పలికారు.

లేఖలు:

హాల్లర్లు-పెల్లర్లు-సెపరేటర్లు

ఆర్యా,

పూర్వకాలంనుండి ప్రతి గ్రామంలోనూ సామాన్యంగా ఒక హాల్లరుమిల్లు ఉంటూ వుండేది. బస్తీలలో మాత్రం గేదరు మిల్లులు వుండేవి. హాల్లరు అనగా పిశిలెడరు—కత్తి మధ్యను ధాన్యం పలిపి బియ్యంగా మార్చే యంత్రం. దీనిలో 4, 7, 2 నెంబర్లని చిన్న పెద్ద సైజులు వున్నవి. 4, 5 వేల పెట్టుబడితో చిన్న బస్తీ, మరూరు 10 వేల పెట్టుబడితో పెద్దసైజు బస్తీ నిర్మించుకోవచ్చు ఇది పురాతన సాధనం. దీనిలో ఆడించిన బస్తా ధాన్యానికి సుమారుగా 46 కిలోలు మాత్రం బియ్యం దిగుబడి వస్తుంది. ఈ బియ్యంలో పట్టు గింజలు కూడా 2, 3 కిలోలవరకూ, వుంటాయి. అవి మళ్లా ఇంటివద్ద జల్లెళ్లు తేలులా పుపయోగించి బాగుచేసుకుంటేనే తప్ప వండు కోవటానికి వీలుపడవు. మళ్లీ ఆ పట్టు లోటిలో దంచుకోవాలి, లేకపోతే మళ్లీ మరకు తీసికెళ్లాలి. హాల్లరు మిల్లుల కథ ఇది.

ఇకపోతే పెల్లరు అంటే తెలుగులో తిరగలి అన్న మాట. ఇందులో ధాన్యం ఆడించినప్పుడు హాల్లరు మిల్లులోకంటే 2, 3 కిలోల బియ్యం ఎక్కువగా దిగుబడి వస్తుంది. కాని హాల్లరులో బియ్యంలాగే ఇందులోనూ పట్టు రాగలవు కనుక శ్రమ దీనికి తప్పదు. పైగా ఈ రెండు రకాల మిల్లులలోని బియ్యంలో నూకలుజాస్తిగా వుంటాయి, గింజ విరిగిపోతుంది కూడా. కారణం హాల్లరు రెండు ఇనుపపొమాన్ల పరికరం గాన దాని నందున నలిగి అలా అవుతాయి హాల్లరు మిల్లుకంటే మరి రెండు వేల పెట్టుబడితో పెల్లరు పూర్తి అవుతుంది.

గేదర్లు పెల్లరులో పిచ్చుకలు ఒలిచినట్లుగా ఒలిచిన బియ్యం జల్లించి పట్టను వేరుచేసి బియ్యాన్ని మాత్రం ముందుకు పంపుతాయి. కాని పన్నని పట్టు ఆ బియ్యంలో కొద్దిగా వుండడంవలన అట్టి పట్టు పట్టుకోడానికి పర్సాలు పైకి తేలేలాక కొన్ని ఆయా బెజ్జాలగుండా జారి బియ్యంలో కలిసి వుండటం పరాజం.

జాలే మూడవ రకానివి సెపరేటర్ మిల్లులు. ప్ర

వ్యవసాయోత్పత్తులు: రైతుల సమస్యలు

"లయన్స్" గోష్ఠిలో శ్రీ తిమ్మారెడ్డి వివరణ

విజయవాడ, డిసెంబరు 28: దేశంలో అంతటా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ఠమైన నిబంధనలతో కట్టుబడివుండటంచేత ప్రభుత్వం చేయదల్చుకున్న మంచి ఏమాత్రం ప్రజలకు అందటం లేదని యిటువంటి పరిస్థితులను చూస్తూ అనుభవిస్తున్న ప్రజల ఎదుటే ముఖ్యంగా లయన్స్‌క్లబ్ సభ్యులు, వ్యాపారస్తులు మైదానాలు మేధావులు తమ అనుభవాలను అభిప్రాయాలనునిర్భయంగాబహిరంగంగా చాటకపోతే మనరిపాలన సాధ్యం కాదని, ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందదని యీ ఉదయం యిక్కడ రైల్వేయిన్‌స్టిట్యూటులో లయన్సు ప్రాంతీయ మహాసభ నిర్వాహకులేర్పరచిన ఆహారము—దేశరక్షణ గోష్ఠిలో ప్రధాన ప్రసంగం చేసిన ప్రదేశ్ కాంగ్రెస్ నేత శ్రీ పి. తిమ్మారెడ్డి ఉద్ఘాటించారు.

ఈ గోష్ఠిని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీయు.పుల్లారెడ్డి ప్రారంభించారు. లయన్సు కార్యక్రమనిర్వాహకులు శ్రీ కె. సీతారామన్ సభాప్రారంభ ప్రకటన చేశారు.

శ్రీ ఎన్. హరినాథ్ ప్రార్థన, శ్రీ డి. రాధాకృష్ణమూర్తి జెండా ప్రణామం చేసిన తరువాత గోష్ఠి ప్రారంభమయింది. శ్రీ కె. వి. గోపాలస్వామి పరిశీలకులుగా వ్యవహరించారు.

శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రసంగంలో ఈ సంవత్సరం ప్రత్యేక ప్రకృతి పరిస్థితులు బాగులేదు కాబట్టి రైతులు ఏ త్యాగానికైనా సిద్ధపడి ప్రభుత్వం చెప్పినంతా చేయదలచిందని కాని పరిస్థితులు మెరుగుపడ్డప్పుడు పంట ఉత్పత్తి ఖర్చుకు తగ్గట్టుగా ధర నిర్ణయించాలని కోరగల రన్నారు.

అప్పు తీర్చటంలో చిక్కచ్చిగా వుండే రైతుకు ప్రభుత్వ బ్యాంకులు ఏమి అప్పు యిస్తున్నాయి? అని ప్రశ్నించారు. యంత్రాలు కొంటే 75% అప్పు యిస్తారుగాని, భూమి మీద 50% న్నా అప్పు ఇవ్వరు అని విమర్శించారు ప్రతిఏటా వ్యవసాయం ప్రారంభించటానికి రైతులప్పులకోసం దేవులాడుతూ చివరకు పంట పండగా పండకపోతే, పన్నులు వసూలుచేయటం, అప్పులు వసూలు చేయటం వాయిదా వేయండి అని ప్రభుత్వాన్ని ప్రార్థించటమేనా? ఈ రీతి రైతుకు ఎన్నాళ్లు? ఇది అవమానకరం అనిప్రశ్నించారు. ఒక వృత్తిలాభించక పోతే యింకో వృత్తికి పోతాం, ఒక వ్యాపారం లాభంలేకపోతే యింకో వ్యాపారానికి పోతాం కాని వ్యవసాయదారుడు భూమిని వదలి వ్యవసాయాన్ని వదిలిపెట్టి ఎక్కడికి పోతాడు? అని ప్రశ్నించారు.

భూసంస్కరణలు అంటే రైతు అనుభవించే భూమి భాగువడటం, ఎక్కువమంది అవుతుంది కాని రైతు లాగా సహకార వ్యవసాయం వచ్చి వ్యవసాయం కాదు అన్నారు. వ్యవసాయంచేయటానికి గిట్టని కొద్దిమంది కష్టార్జితం కలిగి మూలధనంతో లాభించకోవచ్చు కాని ప్రధాన వస్తువు ఉత్పత్తి పెరగటం, వ్యవసాయం లాభదాయకంగా వుండటం అన్నారు. ఆంధ్ర దేశానికి మన్నే అవకాశాలు వున్నాయని ముఖ్యంగా భూపరాన్ని రక్షించుకోటం, భూగర్భంలోవున్న నీటిని వుపయోగించుకోటం అవసరమన్నారు. ఈ పద్ధతిలో పల్లె మెట్ట ప్రాంతాలలో కూడ పంటలు పండుగువా నీరు లభించగలదని మాజేటిడులో ఒక రైతు ట్యూబ్‌లాబిద్వారా 250 ఎకరాలు సేద్యంచేస్తున్నారన్నారు ఆయిల్ యింజన్లు, విద్యుచ్ఛక్తి ట్రాక్టర్లు మొదలైన వన్నీ చవకగా వీలైతే సబ్సిడీద్వారా సకాలంలో రైతుకు అందచేయాలన్నారు. రసాయనిక ఎరువులు విరివిగావాడటం ఎంతైనా అవసరం అన్నారు. విశాఖపట్టణం, కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీలు 1963 లో ఉత్పత్తి సాధించి వుండాల్సింది అన్నారు. యంత్ర పాటవంలో వెనుకపడ్డ నిలవచేసే అవకాశం వుంటుంది. పంటకోసేటప్పుడు రోగాలనుండి క్రిమికీటకాల నుండి రక్షించటం అవసరం అన్నారు.

బోరింగు బావులు, ట్యూబ్ బావులు, ఫిల్టర్ పాయింట్లు వల్లనే ప్రతి ఏటా 30 లక్షలు నుండి 40 లక్షల ఎకరాల సేద్యం అయే అవకాశం ఉందని అటువంటి పరిస్థితిలో అవారదిగుమతి ఎందుకు అని ప్రశ్నించారు.

శ్రీ ఒ. పుల్లారెడ్డి గోష్ఠిని ప్రారంభిస్తూ జనాభా పెరుగుదల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ఆలికట్టక పోతే ఉత్పత్తి ఎంత పెరిగినా దేశ అవసరాలు తీరటం దుర్లభం అన్నారు. భూసంస్కరణలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క తీరుగా ఉన్నాయని అందులో ఒక నిర్దుష్టమైన విధానం కాని అభిప్రాయం కాని వ్యక్తం కావటంలేదన్నారు. పంట ఎంతో వృధా అయిపోతున్నదని, అలా వృధా అవుతున్నదాన్ని రక్షించుకుంటే అహార కొరత ఉండదన్నారు. రసాయనిక ఎరువుల వాడకం ఎక్కువచేయడం, ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించి ఉత్పత్తి అధికం చేయటం అవసరమన్నారు. రైతులకు మజూరు చేసే లక్షలు వారికి చేరకుండానే దోపిడీ జరగటం, ఒక చేట చేరినా సరాసరి చేరటం లేదని విమర్శించారు. వ్యవసాయ విద్య అవసరాన్ని వివరిస్తూ ప్రస్తుతం తక్షణ అవసరాల వ్యవసాయ శాఖ ద్వారానే తీరవలసి ఉన్నా, వ్యవసాయ ప్రయోగాల విస్తరణ పల్లెకే, ప్రయోగాల ఫలితాలు అమలు చేయటం ద్వారా ఉత్తరోత్తరా వ్యవసాయం అభివృద్ధి చేయగలదన్నారు.

రక్షణ విషయం మాట్లాడుతూ మనం బలం సాధించుకోవడమే గౌరవ స్థానం అభించటం, శత్రువు దాడి చేయకుండా ఉండటం జరుగుతుంది అన్నారు. దేశంలో మూడు మన రెండా ఎనిమిదేళ్ల నిరక్షరత మనం నిర్మూలించుకోవాలి అన్నారు.

అనంతరము—దేశరక్షణపై జరిగిన గోష్ఠిని సమాప్తంచేస్తూ, శ్రీ కె. వి. గోపాలస్వామి రాష్ట్రంలోని ప్రభుత్వ పని వ్యవసాయ విశ్వవిద్యాలయం తీసుకొని విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు వాటి ఫలితాలను అందించవలసిందిగా సూచించారు.

ఈ గోష్ఠిలో శ్రీయుతులు పద్మి రంగనాథశాయి, ఒ. కె. పరదరావు, డా. ఎస్. హెచ్. పద్మనాభరావు పాల్గొని అనేక సూచనలు చేశారు.

అనంతరం శ్రీ మాచిరెడ్డి రామారావు 'గ్రూప్ డైనమిక్స్' అనే అంశంపై ప్రసంగించారు.

సభాధ్యక్షుల ఉపసంహారవాక్యం అనంతరం కార్యదర్శి శ్రీ హరేకృష్ణ వందనసమర్పణ చేశారు.

చైనా రివ్యూ పత్రికపై నిషేధం

పెకింగ్ నిరసనకు భారత్ అభ్యంతరం

న్యూఢిల్లీ, డిసెంబరు 28—దేశంలో 'చైనా రివ్యూ' పత్రికను నిషేధించటంపట్ల చైనా ప్రభుత్వం నిరసన తెలపడం భారత ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమేనని భారత ప్రభుత్వం తెలియజేసింది.

చైనా నిరసన అవాంఛనీయమైనదనిభారత్ పేర్కొన్నది.

ఇక్కడి చైనా రాయబార కార్యాలయానికి ఈ మేరకు ఒక లేఖను నిన్న అందజేశారు.

కొంతమంది చైనా జాలీయులు భారత్ మంచి బహిష్కరించిన విషయాన్ని చైనా అనధికార లేఖలో ప్రస్తావించడం ద్వారా, 'భారత్ అత్యాచారాలను' గురించి తాను చెప్తున్న ఆరోపణలను సమర్థించుకోవడానికి పాతసంఘటనలు తిరిగి పేర్కొంటున్నదనిఈ లేఖలో వివరించారు.

భారత వ్యతిరేక కార్యకలాపాలకు నిర్వహిస్తున్నందువల్లనే చైనా జాతీయులను బహిష్కరించినట్లు 1960 అక్టోబర్, 1962 మే, 1965 మార్చి నెలలో ప్రాసిన లేఖలో స్పష్టంచేయడంజరిగిందనిఈ లేఖలో తెలిపారు.

1965 అక్టోబరు 20 వ తేదీన చైనా వ్రాసిన లేఖకు ఇది ప్రత్యుత్తరం.

చైనా రివ్యూ పత్రిక ఈ దేశంలో అవాంఛనీయ కార్యకలాపాలను నిర్వహిస్తున్నదని, కాగా దేశంలోని చట్టాలను ఉల్లంఘించే వారికి మద్దతుగాచైనా నిరసన లేఖ పంపడం భారత ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమేనని లేఖలో వివరించారు.

బక్షీ విషయంలో కాశ్మీర్ హైకోర్టు తీర్పు

సుప్రీంకోర్టుకు అప్పీలు: శ్రీ ధార్ ప్రకటన

జమ్ము, డిసెంబరు28: కాశ్మీర్‌మాజీప్రధాని గులాంమహమ్మద్ బక్షీపై ఆరోపణలను విచారించడానికి సంఘాన్ని ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు చెల్లదని రాష్ట్ర హైకోర్టు లుచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టుకు రాష్ట్రప్రభుత్వం అప్పీల్ చేయగలదని కాశ్మీర్ హోమంత్రి శ్రీ ధార్ నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ వెల్లడించారు.

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ యానాం 24వ డిప్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడెమీలో 'ఆల్‌రౌండ్—జెంటిల్‌మన్—కేడెట్'గా పరిగణించబడిన అకాడెమీ అండర్ ఆఫీసర్ శ్రీ ఏ. కె. మిశ్రాకు గౌరవఖడ్గం బహూకరిస్తున్న దృశ్యం.

భారత్, పాక్ రెండిటిపై ఉథాంట్ విమర్శ

యుద్ధ విరమణ ఉల్లంఘనలపై నివేదిక

న్యూయార్క్, డిసెంబరు 29: భారత్-పాక్ యుద్ధ విరమణ అమలుపై భద్రతామండలికి సమర్పించిన నివేదికలో ఉభయ దేశాలను సమితి కార్యదర్శి ఉథాంట్ విమర్శించారు.

ఉభయపక్షాలు పెక్కు సందర్భాలలో యుద్ధవిరమణను ఉల్లంఘించాయని ఆయన తన నివేదికలో పేర్కొన్నారు.

యుద్ధవిరమణరేఖ నుంచి సేనల ఉపసంహరణ గురించి భారత్ పాకిస్తాన్‌లతో తన ప్రతినిధిగా జనరల్ మహారాజియా జరుపుతున్న చర్చలను ఆయన ఈ నివేదికలో పేర్కొననేలేదు.

ఉథాంట్ ఈ నివేదికలో పేర్కొన్న 56 ఉల్లంఘనలలో అధికభాగం, శతఘ్నులు తేలికరకం ఆయుధాలతో కాల్పులకు సంబంధించినవి.

—:o:—

తారాపూర్ అణుశక్తి కేంద్రంలో సమ్మె

బొంబాయి, డిసెంబరు 29 తారాపూర్ అణుశక్తి కేంద్ర నిర్మాణంలో పనిచేసే కార్మికులు సమ్మె చేస్తున్నారు. సమ్మె దాదాపు రాత్రుర్వ్వన ఫలితంగా నలుగురు అమెరికన్లతో సహా 12 మంది అధికారులు గాయపడ్డారు అని నిర్మాణాన్ని నిర్వహిస్తున్న కంపెనీ ప్రకటించింది.

20 జిల్లాలలో బియ్యం మిల్లుల ఉత్పత్తిపై 75 వంతుల లెవీ

రాష్ట్రప్రభుత్వం ప్రకటన: తొమ్మిది సరిహద్దు జిల్లాలలో రైతులనుంచి ధాన్యం సేకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29: రాష్ట్రంలోని 20 జిల్లాలలోను బియ్యం మిల్లుల ఉత్పత్తిలో నూటికి 75 వంతుల చొప్పున లెవీ ఉంటుందని ప్రభుత్వం నేటి సాయంకాలం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

ఒక జిల్లాలో ధాన్యంపై లెవీ ఉన్నా లేకపోయినా బియ్యం మిల్లుల ఉత్పత్తిపై మాత్రం లెవీ ఉంటుందని, ఆ ప్రకటనలో వెల్లడిచేశారు.

పూర్తిగా హల్లర్లతో మాత్రమే పనిచేసే మిల్లులదుమాత్రం ఈ లెవీ ఉత్తరువునుంచి మినహాయించడం జరుగుతుందని, ప్రకటనలో స్పష్టం చేశారు.

ప్రస్తుతం నిబంధనను పత్రికా ప్రకటనలో ఇలా ఉన్నది: 1965 అక్టోబర్‌లో 17 జిల్లాలలో ప్రవేశపెట్టిన ధాన్యం లెవీ సేకరణను బదులు తొమ్మిది జిల్లాలలో—అంటే నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, అనంతపురం, మహబూబ్‌నగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, శ్రీకాకుళంజిల్లాలలో మాత్రం ఉత్పత్తిదారులపైనే ధాన్యం లెవీ కొనసాగించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

అన్ని జిల్లాలలోను బియ్యం మిల్లులు 75 వంతులు బియ్యాన్ని ప్రభుత్వానికి విక్రయించవలసివస్తే, మిగిలిన బియ్యాన్ని కలకత్తా ఉత్పత్తి ప్రదేశం పంపిణీచేస్తారు.

"ధాన్యంలెవీ కొనుగోలు తొమ్మిది జిల్లాలలో ధాన్యం, బియ్యం నిల్వలను నిరోధించి మార్కెట్ ప్రయోజనం జరుగుతుంది. ఇతర జిల్లాలలోమాత్రం సంవత్సరం ధాన్యం, బియ్యం నిల్వలపై ప్రయోజనం జరుగుతుంది.

"ధాన్యం లెవీ కొనుగోలు తొమ్మిది జిల్లాలలో, సీటిపారుదల మరియు వర్షపు జిల్లాలలో, పారుదల ప్రాంతాలలో సాగయ్యే భూములపై ధాన్యం లెవీ ఉండబోదు".

—:o:—

ఇంద్రజిత్ రిఖ్యేకు కొత్త పదవి

మధ్యపాఠ్యంలో సమితిబలాల అధికారిగా నియామకం

జక్యరాజ్యసమితి, డిసెంబర్ 29: జక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ సైప్రస్ రాయబారి అయిన మేజర్‌జనరల్ ఇంద్రజిత్ రిఖ్యే మధ్యప్రాచ్యంలోని సమితి బలాల ప్రధానాధికారిగా నియమితులైనారు.

ప్రస్తుతం ఆ పదవిలో ఉన్న మేజర్‌జనరల్ సెన్సాసర్మేంటోగుంటి అధికార బాధ్యతలను జనరల్ రిఖ్యే వచ్చే ఫిబ్రవరి 1 వ తేదీనుంచి ఉథాంట్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

కాంగో, యెమన్, పశ్చిమ ఇరాన్, లాటిన్ అమెరికాలలో సమితి బలాల అధికారిగా జనరల్ రిఖ్యే పనిచేశారు.. నూతన పదవి అయిన ఒక సంవత్సరం పాటు నిర్వహిస్తారు.

మరి రెండు రష్యన్ ఉపగ్రహాల ప్రయోగం

మాస్కో, డిసెంబర్ 29: రష్యన్ ప్రయోగ పరంపరలో అన్నిటిని మరి రెండు ఉపగ్రహాలను రోదసిలోకి ప్రయోగించింది. అవి రెండూ సమర్థంగా పనిచేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

విద్యుచ్ఛక్తిసరఫరాలో మరికొంత కోత

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 29: పరిశ్రమలకు జరిగే విద్యుచ్ఛక్తి సరఫరాలో ఎటువంటి తేడాలేకుండా మరికొంత కోత ఉంటుందని, దీ డిక్కడ అధికారపూర్వకంగా తెలియచేయబడింది. దీని ప్రకారము ఇప్పటికు 20 శాతం కోతవున్న చోట్ల ఇకముందు 30 శాతం ఉంటుంది.

అయితే పెంపకందార్లకు, దినపత్రికలకు, టీవీపరికరాలకు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు, విద్యుద్దీపాల ఏర్పాట్లకు, ఆసుపత్రులకు మరియు నిర్మాణాలు తయారుచేసే ఫ్యాక్టరీలకుమాత్రం ఈ కోత వర్తించదు.

సిమెంట్, ఆస్బెస్టస్, ఎరువులు, క్రిమిసంహారక దౌషధాలు, వ్యవసాయ యంత్రాలు, పంపుసెట్లు, దౌషధాలు, మాదెలెద్ది కర్మాగారాలు మొదలైన పరిశ్రమలను పంపుసెట్లు వినియోగదారులుకూడా ఈ కోతనుంచి మినహాయిస్తారు.

కొన్ని కాలాలలో మాత్రం పనిచేసే పరిశ్రమలు, నిర్మాణంలో ఉన్న పరిశ్రమలు మొదలైనవాటిని ప్రత్యేక పరిగణనలోనికి తీసుకొంటారు. ఆ పరిశ్రమలవిషయాన్ని పరిశీలించడానికి స్థానికాధికారులకు అధికారాలుఇచ్చారు.

పరిశ్రమలను ఎక్కువ వ్యవధులలో పని చేయించడానికి, నిరంతరం పనిచేసే పరిశ్రమలను పిల్లిష్టకాలంపాటు మూసివేయడానికి సంబంధించిన ఒక ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి సంస్థ పరిశీలిస్తోంది.

—:o:—

తిరుపతిలో విగ్గుల ఫ్యాక్టరీ

అమెరికాసంస్థ సంసిద్ధత

తిరుపతి, డిసెంబరు 28— జుట్టును విసర్జన చేయడంద్వారా తిరుపతి దేవస్థానం పోగేసారు. 20 నుంచి 25 లక్షలరకు ఆదాయం పొందగలదని తెలుస్తోంది. అదే సమయంలో ప్రభుత్వం కొంత విదేశమారక ద్రవ్యాన్ని కూడా పొందుతుంది.

విగ్గులు మొదలైన వాటికి పాశ్చాత్య దేశాలలో మంచి గిరాకీ ఉంది. వాటిని ఈ పట్టణంలో తయారు చేసేందుకు ఒక ఫ్యాక్టరీని నెలకొల్పడంలో పనియవడడానికి ఒక అమెరికా సంస్థ సంసిద్ధతను తెలియజేసింది.

దేవస్థానంవారు వ్యవస్థగా ఫ్యాక్టరీని పెట్టాలని ఆసుకుంటున్నారు కూడా.

యాత్రికులు సమర్పించే జుట్టును ఇంత వరకు దేవస్థానంవారు వేలం వేస్తున్నారు. ఇందువల్ల పాలీన దాదాపు రు. 12 లక్షలు ఆదాయం వస్తోంది.

భద్రాచలం సమితి సమావేశం నిలుపుదల

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29—భద్రాచలం పంచాయతీ సమితి అధ్యక్షురాలు శ్రీమతి పి. వాణి రమణరావుపై విశ్వాసరాహిత్య తీర్మానం చర్చించేందుకు 1966 జనవరి 5 తేదీన ఏర్పాటు చేయదానికి నిర్ణయించిన సమితి సర్వ సభ్య సమావేశాన్ని నిలుపుదలచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ నరసింహం స్టే ఉత్తర్వు ఇచ్చారు.

జనవరి 5 వ తేదీన ఏర్పాటు చేయడానికి సంకల్పించిన సమావేశాన్ని నిలుపుదల చేయవలసిందిగా కోరుతూ శ్రీమతి రమణారావు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. శ్రీ పి. ఏ. చౌదరి అర్జీదారు తరపున వాదించారు.

—:o:—

లా కమీషన్ అధ్యక్షులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29—న్యాయశాఖ కార్యదర్శి, శ్రీ డి. మార్కండేయస్వామి, (పిలుఆంధ్రప్రదేశ్ లా కమిషన్ రేలర్ కమిషనుతో పాటు న్యాయవాదులు, కాపీ రైటు, పేటెంటు న్యాయవాదులు) లా కమిషన్ అధ్యక్షుని నియమించడం కూడా, అవసరంగా నిర్వహించే అధికారం అప్పగించారు.

లా కమీషన్ అధ్యక్షులు శ్రీ పి. నృత్యనారాయణరావు సెలవుపై వెళ్లనందువల్ల శ్రీ మార్కండేయస్వామిగారికి అదనపు బాధ్యత ఇచ్చారు.

—:o:—

కాలికట్, డిసెంబరు 29: ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్, నేడు ఉదయం రైలులో విశ్వకుళంనుంచి అట్టుకు వచ్చారు. అధికారులు, అధికారులు, రైలు స్టేషనులో వారికి హృదయపూర్వక స్వాగతం అందించారు.

—:o:—

కొలంబో, డిసెంబరు 29—సిలోన్‌లో 1965 సంవత్సర కాలంలో మనుషుల రోజులు రెండు పాత్రలుపంచుకుని జరిగినట్లు స్థానిక పత్రికలు ప్రకటించాయి.

ఉభయతేమము

వైజయంతిమాల క్యాలెండరు

ప్రతి ఒక్క టినోపాల్ గిఫ్ట్ ప్యాకెట్‌తో

సినీతార వైజయంతిమాల సుందరవర్ణ ఛాయాచిత్రం... మీ 1966 టినోపాల్ క్యాలెండరుకోసం ప్రత్యేకంగా సాతింప బడింది. టినోపాల్ గిఫ్ట్ ప్యాకెట్టును యీ రోజే కొని మీ గృహాలంకరణకు వైజయంతిమాల క్యాలెండరు ఉచితంగా పొందండి కొనండి టినోపాల్ వేస్తేనే వాడండి. బాల్చీనిండా వున్న బట్ట అన్నింటిని అధికంగా తెల్లగా చేస్తుంది. ఒక బట్టకయ్యే ఖర్చు మైనాకంటే తక్కువ!

సమీపంలోని మీ టినోపాల్ డీలరును వైజయంతిమాల క్యాలెండరు ఉచితంగా పొందండి—సరఫరా వున్నంతవరకే!

టినోపాల్ అన్నింటికన్న అధికంగా తెల్లగా చేయును

సుప్పర్ గైజిగి లిమిటెడ్, పి. బి. బాక్స్ 965.
టినోపాల్ జె. ఆర్. గైజిగి ఎస్. ఎ., బాసెల్, బాంబాయి 1 (I)
స్విట్జర్లాండ్ యొక్క ట్రేడ్‌మార్కు చేయబడిన ట్రేడ్-మార్కు.

Shilpi SG 133 A Tel

ఆధారపడుటకు ఒక ఫ్లాష్ లైట్!

ఇదిగో ఒక సమర్థమైన ఫ్లాష్ లైట్. దీని ఎలాగని మరితరం, దీనిని యెల్లవేళల ఉత్తమ సహచరునిగా చేస్తుంది. దీనిని బ్యాగ్‌లో సులభముగా ఉంచుకొనుటకు అనువైనది. జన్‌తా ఫ్లాష్‌లైటు ఒకటి అందుబాటులో ఉంచుకొనండి.

JANTA
గీప్ తయారు

గీప్ ఫ్లాష్‌లైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
28, కోఠీ రోడ్,
అలహాబాద్-1.
STERLING GEEP

మళ్లీ తాత్కాలిక యుద్ధ విరమణ

త్వరలో సైగాన్ ప్రభుత్వ ప్రకటన సంభవం

సైగాన్, డిసెంబర్ 29: వియత్నాం సంబంధించి సంబంధించిన మళ్లీ వెలో తాత్కాలిక యుద్ధవిరమణ ప్రకటించబోవుచున్నట్లు దక్షిణ వియత్నాం సంబంధించిన ప్రభుత్వ వర్గాలవారు నేడిక్కడ వెల్లడి చేశారు.

క్రిస్మస్ యుద్ధవిరమణకంటే ముందే ప్రభుత్వం ఆ విధంగా సంకల్పించింది, జనవరి 19 నుంచి 29 దాకా వియత్నాంలో సంవత్సరాంతపు యుద్ధవిరమణకై వీయట్‌కాంగ్ విప్లవ రాజకీయ విజ్ఞప్తులలోఈ చర్యకు సంబంధం లేదని ఆ వర్గాలవారు వివరించారు.

తాము ప్రకటించిన్న యుద్ధవిరమణ ఎంతకాలం అమలులో ఉండేదీ చెప్పలేదు. త్వరలో అధికార ప్రకటన వెలువడగలదని వారు వివరించారు.

వీయట్‌కాంగ్ రేడియో విప్లవ రాజకీయ విజ్ఞప్తులో అమెరికన్ వారి మిత్ర రాజ్యాల సేనలను గురించిప్రస్తావనే లేదు. వీయట్‌కాంగ్ రేడియో సైగాన్ ప్రభుత్వానికే విజ్ఞప్తి చేసింది. దక్షిణ వియత్నాం మంత్రి వర్గం తాత్కాలిక యుద్ధవిరమణ విషయమై వేడిక్కడ సమావేశమై చర్చిస్తున్నది.

సైగాన్ ప్రభుత్వం గైర్‌కమ్యూనిస్టు విప్లవం పట్ల అమెరికా సైనిక వర్గం వైఖరి ఏ విధంగా ఉంటుందో తెలియటం లేదు.

కొత్తగా తలపెట్టిన ఈ ప్రతిపాదనను గురించి అమెరికన్ వర్గాలను తెలిసి మాట్లాడ లేని వ్యక్తం కాలేదు.

శ్రీమతి దాసప్ప రాజీనామాపై నిర్ణయం

నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, డిసెంబరు 29—మైసూరు రాష్ట్ర సమాజసంక్షేమశాఖా మంత్రిణి శ్రీమతి యశోదరా దాసప్ప రాజీనామా అమోదించేదీ లేదీ తాము గురువారం సాయంత్రం, మంత్రి వర్గం సమావేశం తర్వాత వివరంగా చెప్పగలమని, ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ అన్నారు.

ఢిల్లీనుంచి రాగానే, పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు జవాబుగా ఆయనపై విధంగా చెప్పారు.

మద్యనిషేధాన్ని సడలించాలని మంత్రి వర్గం నిర్ణయం చేసినప్పటినుంచీ, అ నిర్ణయం కాంగ్రెస్‌అధ్యక్షుని విరుద్ధమని, తాము అందుకు అంగీకరించమని శ్రీమతి దాసప్ప బహిరంగంగానే ప్రకటిస్తున్నారు.

గమనిక

హైదరాబాదు, డిసెంబరు 29: శ్రీశైలం డ్యాం కారిడాం నిర్మాణం "వర్షాకాలంలో" పూర్తి చేయాలని ఆ ప్రాజెక్టు నిర్వాహకులు ముందే నిర్ణయించినట్లు మిన్న ప్రచురం చాము. అది సరి కాదు. "వర్షాకాలంలోగా" పూర్తి చేయాలని నిర్ణయం జరిగినట్లున్నదని గమనించగలరు అన్నారు.

2 వేల గ్రామాలకు రక్షిత నీటి సరఫరా ఏర్పాటు

కేంద్రం రు 20 కోట్లు ఇచ్చినట్లు మంత్రి లక్ష్మీనరసయ్య వెల్లడి

నెల్లూరు, డిసెంబరు 28: ఈ రాష్ట్రంలోని గ్రామాలలో త్రాగునీటిపథకాలు ఏర్పాటు అమలుపరచడానికి కేంద్ర ప్రభుత్వం రు. 20 కోట్లు యిచ్చింది, ఆ డబ్బుతో రెండువేల గ్రామాలలో ఆరా పథకాలు అమలు చేయడానికి ప్రణాళికలు తయారవుతున్నాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య నెల్లూరు పర్యటనలో విలేకరులతో చెప్పారు.

ఈ గ్రామాలలో అమలయిన ఏర్పాటికి రు. 1 లక్ష ఖర్చుకాగలదని కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యరెడ్డి తెలిపారు.

అనంతరం ఎన్నికయినతరువాత నుండి నీటిసరఫరాపథకాలకు మంత్రి ప్రాధాన్యతనిస్తారు అని తెలిపారు.

అంతేకాక కొన్నిచోట్ల ఆ గ్రామాలలో నీరుసరఫరా పథకాన్ని అమలు చేయడానికి తెలిపారు.

నాపడా గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లా పెద్దతాలూరు నాపడా గ్రామ పంచాయతీ ఈ దిగువ పనులకు సీలు చేసిన గ్రావెలు రోడ్లు వేయుటకు మరియు పనులు పూర్తి చేయుటకు తేదీ 7-1-1966 సాయంత్రం 4 గంటలకు సీలుచేసి టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 4—30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును. డిపాజిట్లు చెల్లించి టెండర్లు మాత్రమే అంగీకరించబడును. పంచాయతీ రిజిస్టరు కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు దాఖలుచేయవలెను. స్టిమేట్ల వివరములు, నియమాలు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

పని వివరములు	డిపాజిట్టు
(1) పంచాయతీ పరిధిలో 7 గ్రావెలు రోడ్లు వేయుట— స్టిమేట్ల మొత్తం రూ. 6000/—	రూ. 300—00
(2) బస్ షెల్టర్ తీయుట, బస్ బెంచ్ పెట్టుట చేయుట.	రూ. 25—00
(3) సిమెంటు ట్యూబు బావులు నిర్మించుట చేయుట (సైజు 3 అ. నుండి 2½ అ. వ్యాసం (24) నెం.)	రూ. 25—00
(4) సిమెంటు పైపులు నిర్మించుట చేయుట 1 అ. వ్యాసము 6 అ. పొడవు — 20నెం. 1 అ. వ్యాసము 3 అ. పొడవు — 10నెం.	రూ. 25—00

షరా:— 3, 4 అంశములు తీసుకొన్నవారు కంపెనీల మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను.

నాపడా
తే 24—12—65 } (సం) కె. వి. సుబ్బారావు, బి. ఏ.,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఇప్పుడే చందా కట్టండి!

సోవియట్ భూమి

పవిత్ర పక్ష పత్రిక తగ్గింపు రేట్లు 15-4-1966 వరకు

తెలుగు తదితర భారతీయ భాషలు
సంవత్సరం రు. 6.00 3 సంవత్సరములకు రు. 10.00
ఇంగ్లీషు
సంవత్సరం రు. 6.00 3 సంవత్సరములకు రు. 12.00

ఉచితం:
తమ చందాదార్లందరికి పటురంగుల అందమైన కేలండర్.
కొత్త చందాదార్లందరికి అదనంగా ఒక ఆకర్షణీయమైన పుస్తకం ఉచితం.
మీ చందా నేరుగా దిగువ అడ్రసుకు పంపండి.

సోవియట్ భూమి కార్యాలయం
22, విజయరాఘవాచారి రోడ్, మద్రాసు-17.

ఇటలీ విదేశాంగమంత్రి ఫాన్‌ఫానీ రాజీనామా

భర్త గౌరవాన్ని పెంపొందించాలని ఫాన్‌ఫానీ సతిచేసిన యత్నం బెడిసికొట్టిన ఫలితం

రోమ్, డిసెంబరు 29—ఇటలీ విదేశాంగ మంత్రి అమింటోర్ ఫాన్‌ఫానీ నిన్న రాజీనామా చేశారు. రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా ప్రధాని ఆల్డోమోరో కోరగా ఆయన నిరాకరించారు.

ఈయన ఇరకాటాలపాలయ్యే రాజకీయ వివాదం చెలరేగిన కారణంగా ఫాన్‌ఫానీ రాజీనామా చేశారు.

విదేశాంగ మంత్రిగా ఫాన్‌ఫానీ సేవ అత్యంత ప్రశంసార్హమైనదని పేర్కొంటూ రాజీనామాను ఉపసంహరించుకోవలసిందని ప్రధాని ఆల్డోమోరో విజ్ఞప్తి చేశారు.

సమితి సర్వసభ్యసభ అధ్యక్షునిహోదాలో నియుక్తుడాయన పోటాలో రాజకీయ యత్నించి సందున ఇటలీ మితవాద వర్గాలు తీవ్రమైన రాజకీయ వివాదాన్ని కల్పించాయి.

అయితే మితవాద వర్గాన్ని సమర్థించే ఒక తీవ్రవిరోధి పత్రిక ఫాన్‌ఫానీ మిత్రుడైన ప్రొఫెసర్ గియోర్గి మోలా పీరాతో గోప్యమైన ప్రకటించడమే రాజీనామాకు ప్రధాన కారణం.

ప్రొఫెసర్‌పీరా ఇటీవల హనోయికి వెళ్లి జరిపిన చర్చల ఫలితంగా వియత్నాం సంఘర్షణ శాంతియుతంగా పరిష్కారం కాగలదనే ఆశాభావానికి ఆస్కారం కలిగింది.

ఇటలీ రాజకీయ రంగంలో ఫాన్‌ఫానీ ప్రధాన వ్యక్తి అనీ, ప్రధాని ఆల్డోమోరో మెతకరకం అనీ, అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌కు ఏమీ తెలియదనీ, దేనిని అర్థంచేసుకోరు ప్రొఫెసర్ పీరా అన్నట్లు ఆ పత్రిక పేర్కొన్నది.

అన్నిటికన్నా మించి అసలు ఆ గోష్ఠి ఫాన్‌ఫానీ ఇంట్లోనే జరిగిందనీ, ఆయన భార్య దానిని ఏర్పాటు చేసిందనీ నిన్న రాత్రి వెల్లడి కావటంతో రాజకీయదుమారం చెలరేగింది.

ప్రధాని ఆల్డోమోరోకు నిన్న రాత్రి పంపిన లేఖలో, తన రాజీనామాకు తిరుగులేదని ఫాన్‌ఫానీ స్పష్టం చేశారు.

తాను విదేశాలలో ఉండగా తన భార్య బియాంకారోజా ఏర్పాటు చేసిన ఈ ఇంటర్వ్యూతో తన కెట్టి సంబంధంలేదని ప్రొఫెసర్ ఫాన్‌ఫానీ తన లేఖలో వివరించారు.

ఫాన్‌ఫానీ న్యూయార్క్‌నుంచి తిరిగి రాక ముందే ఈ ఇంటర్వ్యూ జరిగింది.

అయినప్పటికి తనను ఇరకాటాన పెట్టిన ఈ చర్య కారణంగా విదేశాంగ మంత్రి పదవిలో తానుకొనసాగజాలనని ఆయన వివరించారు.

పి. ఎస్. పి. అధ్యక్షుడుగా మరల గోరే ఎన్నిక

బొంబాయి, డిసెంబరు 28 : నేడిక్కడ జరిగిన ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభ పార్టీ అధ్యక్షునిగా తిరిగి శ్రీ ఎస్. జి. గోరేను, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ప్రేంఛాసిల్‌ను ఎన్నుకుంది.

ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్ శనివారంనాడు మద్రాసులో ఖాదీ గ్రామోద్యోగ భవన్‌ను సందర్శించినప్పటి చిత్రం.

హైదరాబాద్ హెచ్. ఎమ్. టి. పరికరాలు

సంస్థ డైరెక్టరు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 28: "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నిన్న హిందూస్థాన్ యంత్రపరికరాల పరిశ్రమాగారప్రారంభోత్సవంలో సభలో యిచ్చినట్లు, ఈ సంస్థ ఉత్పత్తిచేసే పరికరాలు, కొత్తపద్ధతి నిర్మాణాలు రూపొందించబడినికి కృషి చేస్తాము. ఈ కార్యక్రమం దేశభక్తి, ప్రపూరితంగానూ, సాధ్యవాద వ్యవస్థ కనుగుణంగానూ జరుగుతుంది" అని హెచ్. ఎమ్. టి. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎమ్. పాటిల్, ఇచ్చిన మధ్యాహ్నం, ప్రెస్ రిపోర్టర్ల గిల్డులో మాట్లాడుతూ సూచించారు. శ్రీ మనిస్ కుర్వే స్వాగతమిచ్చారు.

శ్రీ పాటిల్ హిందూస్థాన్ యంత్రపరికరాల నాణ్యతకు, శాశ్వతంగావుండేందుకు పేరు గాంచినదనీ, అమెరికా ముఖ్యనుదేశాలలో మంచి పేరు ప్రఖ్యాతులు కలిగినవనీఅయితేజపాన్‌నుంచి వచ్చే చౌకరకపు సరుకు పోటీకి, యూరప్ నుంచివచ్చే తక్కువ ఖరీదు సరుకు పోటీకి నిలబడి తట్టుకోవలసి వుందనీ శ్రీ పాటిల్ అన్నారు.

ఈ సరుకు ఉత్పత్తి ఈ సంస్థ నిర్వహణలో ప్రవీణులు కానివారి భోక్యం వాంఛనీయం కాదనిఆయన తెలిపారు. విలువగల యంత్ర పరికరాలను ముఖ్యంగా బ్రాజిల్, స్పెయిన్ వంటి అమెరికా దిగుమతి చేసుకుంటోందని కాలక్రమేణా, భారతదేశంనుంచికూడా అమెరికాకు ఎగుమతులుపెరుగుతాయనీ సూచించారు.

అఖిలభారత వైద్య సమ్మేళనం

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహణకు ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబర్ 28 : ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యవర్గం శ్రీ టి. వి. రామానుజస్వామి అధ్యక్షతన గత సుబువారంనాడు ఇక్కడ సమావేశమై అఖిలభారత 45 వ వైద్యసమ్మేళనాన్ని ఆంధ్రప్రదేశ్‌లో జరపడానికి ఆహ్వానించారు.

ఈ సంవత్సరం జరుగవలసిన ఔషధి ప్రస్తావాన్ని పాపికొండలదగ్గర జరపాలని, పశ్చిమగోదావరి మండలి కార్యదర్శి పంపిన ఆహ్వానాన్ని కార్యవర్గం ఆమోదించింది.

ఆయుర్వేద కళాశాల పట్టభద్రులందరికీ 'ఏ' తరగతి రిజిస్ట్రేషన్ ఇస్తించవలెనని, ఇదివరకు రిజిస్టర్ చేసుకొన్న అనుభవ వైద్యుల రిజిస్ట్రేషన్ గడువు మరికొంతకాలం పొడిగించవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుతూ, ఒక తీర్మానం చేశారు. ఆయుర్వేద ప్రచారానికి ఒక పత్రిక పెట్టడానికి కూడా తీర్మానించారు.

పాఠకులకు మనవి

కొంతకాలంగా భారతదేశంలోని వార్తాపత్రికలు అతి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. వార్తాపత్రికలకు కాగితంధర న్యూస్‌ప్రింట్ ధరలు పెరుగుదలే ఈ పరిస్థితికి ముఖ్య కారణం. ఇటీవల పాకిస్తాన్ బదులిచ్చిన శుద్ధాక్రమణ ఈ క్లిష్ట మయిన పరిస్థితిని మరింత తీవ్రం చేసింది.

ఆందుచేతనే 'ఇండియన్ ఎండ్ ఈస్టర్న్ న్యూస్‌పేపర్ సొసైటీ' కార్యవర్గం న్యూస్‌ప్రింటు వాడుకంలో కొన్ని మార్పులు తీసుకురావాలని నిశ్చయించింది. పేజీల సంఖ్య తగ్గించటంగాని, ముద్రించే ప్రతులసంఖ్య తగ్గించటంగాని, లేదా రెండూ తగ్గించడంగాని అవసరమే మోనని కార్యవర్గం సూచించింది.

అయినప్పటికీ, న్యూస్‌ప్రింట్ మార్కెటింగ్ 'వైట్ ప్రింటింగ్' కాగితంకూడా వాడితేగాని పత్రికల ప్రచురణ సాగటం దుస్తరం. వైట్ ప్రింటింగ్ కాగితంధర న్యూస్ ప్రింట్ ధరకన్న సుమారు రెండు రెట్లు ఎక్కువగావుంది. కాబట్టి ధరలు ఎక్కువ చేయటం అత్యవసరం.

1966 జనవరి 1 వ తేదీనుంచి మా పత్రికల ధరలు ఈ క్రింది విధంగా ఉంటాయి

ఆంధ్రపత్రిక దిన పత్రిక	10 పైసలు
ఆంధ్రపత్రిక ఆదివారం సంచిక	15 పైసలు

విమానం ద్వారా భారత దేశంలోపల

దిన పత్రిక ...	14 పైసలు
ఆదివారం సంచిక ...	20 పైసలు

చందా రేట్లు ఈ క్రింది విధంగా ఉంటాయి. ప్రస్తుత చందాదార్ల మొత్తాలు 1—1—1966 నుంచి కొత్త రేట్లు కనుగుణంగా సవరించబడతాయి

ఆంధ్రపత్రిక దినపత్రిక

		పోస్టు ద్వారా రూ. పై
ఒక సంవత్సరం	...	46—00
ఆరు మాసాలు	...	23—00
మూడు మాసాలు	...	11—50
ఒక మాసం	...	3—85

ముఖ్య గమనిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 7—1—66 తేదీ నుంచి మామూలుగా 30 పైసలే 14 1 66 తేదీ నుంచి కనుండి 25 పైసలు. ఈ మార్పును మా అభిమానులు ఏజంట్లు గుర్తించగలరు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 14-1 66 నుండి

ఒక సంవత్సరం	...	19—25
ఆరు మాసాలు	...	9—62
మూడు మాసాలు	...	4—80

ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక అభిమానులు ఎప్పటివలె మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము.

మేనేజర్,
ఆంధ్రపత్రిక.

తెలుగు, సంస్కృత పండితులను గురించి

విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి హామీ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, డిశంబర్ 28: తెలుగు, సంస్కృత పండితులను ఆంగ్ల భాషా పండితులతో సమానంగా గుర్తించాలన్న విషయంలో తమ పరోక్ష సహకారాలు పూర్తిగా ఉండగలవని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి హామీ యిచ్చారు.

ఈ నెల 25 న ఇక్కడ పండితులు ఒక విజ్ఞాపనపత్రమును విద్యామంత్రికి సమర్పించారు. తెలుగు, సంస్కృత పండితుల విద్యా యోగ్యతలను గుర్తించడములోను, వారి జీతభత్యములు వగైరాలకు సంబంధించిన నిబంధనల విషయంలోను వారిని ఆంగ్లభాషా పండితులతో సమానంగా గుర్తించాలని అందులో కోరారు. అందుకు సమాధానంగా మంత్రి పై విధంగా హామీ నిచ్చారు.

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాల నిర్వహించిన సాంస్కృతిక వారోత్సవముల ఆఖరు రోజు సమావేశమునకు అధ్యక్షత వహించిన సందర్భంగా మాట్లాడుతూ, తెలుగును బోధన భాషగా చేయడంలోవున్న చిక్కులే సంస్కృత బోధనలో కూడా వున్నవని మంత్రి శ్రీ బలరామిరెడ్డి అన్నారు. తొందరపడి ఇంగ్లీషును వదలుకోవడం సాధ్యంకాదని, ఇంగ్లీషుస్థానే తెలుగును ప్రవేశపెట్టడము కూడా మంచిదికాదని ఆయన అన్నారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డా. కె. నీలకంఠం సభను ప్రారంభిస్తూ తెలుగును బోధనాభాష చేయడము సాధ్యమని, శాస్త్రీయ, సాంకేతిక పదములను అవసరమైనంతవరకు అలాగే ఉపయోగించటూ తెలుగులో బోధనను ప్రారంభించవచ్చునని చెప్పారు.

కవిత్రయ ప్రశంసలో శ్రీ అచంట జానకిరాం నన్నయ కవితను గురించి, శ్రీ సాధన వీరస్వామినాయుడు తిక్కన కవితను గురించి మాట్లాడారు. శ్రీ సదాశివరెడ్డి మాట్లాడుతూ, ఎర్రాప్రెగడ కేవలం నన్నయ తిక్కనలను అనుసరించడేగాని స్వయం ప్రతిభా వ్యుత్పత్తులను ప్రకటించలేదనడము తప్పు అన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుదర్శనాచార్యులు స్వాగత వచనములు పలికారు.

అఖిలభారత వైద్య సమ్మేళనం

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహణకు ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబర్ 28 : ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యవర్గం శ్రీ టి. వి. రామానుజస్వామి అధ్యక్షతన గత సుబువారంనాడు ఇక్కడ సమావేశమై అఖిలభారత 45 వ వైద్యసమ్మేళనాన్ని ఆంధ్రప్రదేశ్‌లో జరపడానికి ఆహ్వానించారు.

ఈ సంవత్సరం జరుగవలసిన ఔషధి ప్రస్తావాన్ని పాపికొండలదగ్గర జరపాలని, పశ్చిమగోదావరి మండలి కార్యదర్శి పంపిన ఆహ్వానాన్ని కార్యవర్గం ఆమోదించింది.

ఆయుర్వేద కళాశాల పట్టభద్రులందరికీ 'ఏ' తరగతి రిజిస్ట్రేషన్ ఇస్తించవలెనని, ఇదివరకు రిజిస్టర్ చేసుకొన్న అనుభవ వైద్యుల రిజిస్ట్రేషన్ గడువు మరికొంతకాలం పొడిగించవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుతూ, ఒక తీర్మానం చేశారు. ఆయుర్వేద ప్రచారానికి ఒక పత్రిక పెట్టడానికి కూడా తీర్మానించారు.

** ఆకాశవాణి **

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.]
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.

శుక్రవారం; డిశంబరు 31

హైదరాబాద్-ఎ

(405.4మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తిరంజని, 6.55 భక్తిముక్తావళి 7.15 లలిత సంగీత 7.30 గాంధీమార్గం 7.45 ఎస్. ఎ. మహమ్మద్‌కర్ 8.15 సంకీర్తనం 8.30 క్లారినెట్ 11.45 మాధ్యమిక పాఠశాలకు

మ. 12.30కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 2.00 చిత్రసీమ 2.20 క్లారినెట్

సా. 5.30 స్థానిక వార్తలు 5.35 లలిత సంగీతం 6.05 పద్యపఠనం 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి,7.15 దీక్ష, ధరలు, 7.30 బి ఎలె 9.30 బి ఎలె 10.35 బి ఎలె 11.00 నేటి భారత జాతీయ వార్తలు.

హైదరాబాద్-బి

కడప 265.5 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా. 6.00 నుండి రా. 9.30 వరకు

(89.42 మీ)

ఉ. 6.30 ఎ ఎలె 8.00 ఎ ఎలె11.45 ఎ ఎలె

మ. 12.30 ఎ ఎలె 2.00 గానుధ,

సా. 5.30 ఎ ఎలె 7.15 ఎ ఎలె 7.30 సంగీతోత్సవం 8.55 ఎ ఎలె 9.30 సంగీతోత్సవం 11.00 నేటి భారత జాతీయ వార్తలు.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 వందేమాతరం, సుప్రభాతం 6.45 భక్తిరంజని 6.55 భక్తిముక్తావళి 7.15 వాద్య సంగీతం 7.30 గాంధీమార్గం 7.45 వీణ 8.30 హైదరాబాద్ వలె

మ. 11.45 మాధ్యమిక పాఠశాలలకు 12.05 రాష్ట్రగానం 12.15 దేశభక్తి గేయం, 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి

సా. 5.30 స్థానిక వార్తలు 5.35 హైదరాబాద్ వలె 6.05 వాద్య బృందం 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.30 సంగీతోత్సవం 9.25 విరాసు సంగీతం 9.30 సంగీతోత్సవం 12.00 జనగణమన.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6.00 మంగళగానం 6.40 తుది ప్రార్థన 6.55 ఆయుర్వేదం 7.00 తిరుప్పావై 7.15 త. వా. 7.30 గాంధీ అంజలి 7.55 విరాసు సంగీతం 9.30 మెల్లిసై 9.45 పయోనీర్, 10.50 విరాసు సంగీతం

మ. 12.00 కార్మికుల కార్యక్రమం 1.00 స్త్రీలకు 1.40 వాద్యగోష్ఠి 1.55 గీతమంజరి 2.00 త. వా. 2.10 వీణ 3.35 విరాసు సంగీతం 6.20 గీతమంజరి 7.00 పత్రికాగానం 7.15 త. వా. 7.30 వ్యవసాయదారులకు 8.00 సంగీతోత్సవం 9.15 వాద్యగోష్ఠి 9.30 సంగీతోత్సవం 10.40 సంగీతోత్సవం 12.00 జనగణమన.

మద్రాస్-బి

(211.3 మీ)

ఉ. 6.30 మంగళగానం 6.35 ఎ ఎలె 6.45 ఎ ఎలె 7.15 సంగీత మంజరి 7.30 వాద్యబృందం

మ. 1.00పాశ్చాత్యసంగీతం2.00 మధురగీతం 2.10 విరాసు సంగీతం 2.15 హిందూస్థానీ సంగీతం

సా. 5.30పాశ్చాత్యసంగీతం 6.05 ఎ ఎలె 6.35 విరాసు సంగీతం 7.15 సంగీతోత్సవం 8.10 విరాసు సంగీతం 8.15 కార్యక్రమం 8.30 మెల్లిసై 8.45 సంగీతం 9.30 పాశ్చాత్య సంగీతం 10.3 జనగణమన.

58 గ్రాములు (5 తులాలు) తూకము ఉన్న 3200 కంఠహారాలు ఒక్కొక్కటి మన దేశ రక్షణకు అవసరమయిన ఒక్కొక్క టాంకును కొనడానికి ఉపయోగపడుతుంది....

బంగారు బాండ్లు కొనండి-మీ దేశానికి సేవ చేయండి

DA-65/528

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor; S. Sambnu Prasad. phone: Vijayawada 2667, 2660.